జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం

బుధవారం | 9 | జులై | 2025 ◆ పేజీలు : 9




## పార్టీ వారికే ఇల్లు...

2 లో..

## అర్హులకు...

# క'న్నీ'ల్లు'

- ఇందిరమ్మ ఇల్లు పథకంలో భారీ అవక తవకలు
- అసలైన అర్హులకి దక్కని ఫలాలు
- పథకం లక్ష్యం మరిచిన పాలకుల అనుచరులు
- ఆయా పార్టీ చోట నేతలే గ్రామ కమిటీ సభ్యులు
- వారి బంధువులు, పెట్టుబ డిదారులకే కేటాయింపు
- ఒక్కో ఇంటికి రూ. 30 నుండి రూ. 50 వేలు లంచం?
- గ్రామస్థాయిలో పెద్ద దందా
- ప్రేక్షకపాత్ర వహించిన అధికారులు
- జిల్లా కేంద్రంలో సీపీఐ, కాంగ్రెస్ భాగస్వామ్యం..
- పథకం దుర్వినియోగంపై తీవ్ర వ్యతిరేకత

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన **ఇందిరమ్మ ఇల్లు పథకం ఆ పార్టీ నేతలకే ఇల్లు .. నిజమైన అర్హులకు క'న్నీల్లు' ..** అన్న చందంగా అమలవుతోంది. ఈ పథకం అమలులో అసలైన నిరుపెదలకే న్యాయం చేకూర్చాలని నిబంధనలు ఉన్న.. ఆచరణలో మాత్రం తీవ్ర అన్యాయం జరుగుతోంది. **గృహ నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల పెట్టుబడి సహాయం అందే ఈ పథకం అర్హుల ఎంపికను ప్రభుత్వ అధికారులకు కాకుండా, పార్టి అనుచరులకు కట్టబెట్టడంతో.. బంధుత్వం, రాజకీయ, ఆర్థిక అనుబంధాల ఆధారంగా లబ్ధిదారులు ఎంపిక వుతున్నారు.** దీంతో కాంగ్రెస్ ప్రతిసారి పాలనలో ఎవర్ గ్రీన్ హిట్ గా నిలిచిపోయే ఈ పథకం ఈసారి అట్టర్ ఫ్లాప్ టాక్ ను సొంతం చేసుకొంటుంది.

◆ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి





### భద్రాచలం రామాలయం

# ఈఓ రమాదేవిపై దాడి

## దేవాలయ భూముల పరిరక్షణపై తీవ్ర చర్చ

**భద్రాచలం, జూలై 8,ప్రజాజ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం ప్రముఖ పుణ్య క్షేత్రమైన భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (ఈఓ) రమాదేవిపై దాడి ఘటన తీవ్ర కలకలం రేపింది. ఆంధ్ర ప్రదేశ్ సరిహద్దులోని యాటపాక మండలం పురుషోత్తపట్నం దేవాలయ భూముల్లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను అడ్డుకునేందుకు వెళ్లిన ఆమెపై గ్రామస్థులు దాడికి కారణంగా ఆమె స్పృహతప్పి పడిపోయింది. ఆమెను వెంటనే భద్రాచలం ఆసుపత్రికి తరలించారు

**దాడికి దారితీసిన ఘటనలు...**

పురుషోత్తపట్నం గ్రామంలోని దేవాలయానికి చెందిన భూమిలో అక్రమంగా ఇళ్లు నిర్మాణం పేరుతో

మిగతా 2 లో...

## దేవుడి భూములు రక్షించే ఈవోల పై దాడి చేస్తే ఊరుకోం

- రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ


8 లో...



## యోగా...

# అనంతయ్య

### భద్రాద్రిలో ఉచిత యోగా శిక్షణ



ప్రతిరోజు కొద్దిసేపు యోగా చేయడం వల్ల రోజంతా ఉల్లాసంగా ఉండటంతో పాటు .. ఎలాంటి అనారోగ్య సమస్యలనైనా ఇట్టే నయం చేస్తోంది . భద్రాచలం పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయ పార్కులో ఐటీసీ విశ్రాంత ఉద్యోగి , యోగ గురువు పూదోట అనంతయ్య పలువురితో యోగా సాధన చేయిస్తూ వారి జీవితాలను ఆనందమయంగా మార్చుతూ .. ఆరోగ్య భాగ్యాన్ని పెంపొందించేలా చేస్తున్నారు . అసాధ్యాలన్నింటినీ సుసాధ్యం చేస్తున్న మహోన్నత వ్యక్తి యోగ గురువు పూదోట అనంతయ్య పై ప్రజాజ్యోతి అందిస్తున్న ప్రత్యేక కథనం ..



◆ భద్రాచలం, ప్రజాజ్యోతి

4 లో..

## భద్రాచలం రామాలయం ఈఓ రమాదేవిపై దాడి



(మొదటి పేజీ తరువాయి...)

సమాచారం అందుకున్న ఈఓ రమాదేవి, ఆలయ సిబ్బందితో కలిసి అక్కడికి వెళ్లారు. అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలని, భూమి దేవాలయానికి చెందినదని ఆమె వారికి వివరించింది. అయితే, గ్రామస్థులు ఆమె మాటలను వినకుండా, ఆలయ సిబ్బందిపై దాడికి దిగారు. ఈ కారణంగా ఈఓ రమాదేవి తీవ్ర అస్వస్థతకు గురై స్పృహతప్పి పడిపోయారు.

### భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయ భూముల అన్యాక్రాంతం: రెండు రాష్ట్ర ప్రభుత్వాలపై భక్తుల ఆగ్రహం

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయానికి సంబంధించిన వందలాది ఎకరాల భూములు అన్యాక్రాంతం అవుతుండటం తీవ్ర కలకలం రేపుతోంది. ముఖ్యంగా పురుషోత్తపట్నం గ్రామంలో ఉన్న దాదాపు 880 ఎకరాలకు పైగా ఆలయ భూములు అక్రమార్కుల చెరలో చిక్కుకున్నాయి. ఈ భూములను కాపాడటంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని భక్తులు, ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### అసలు సమస్య ఎక్కడ?

భద్రాచలం ఆలయానికి 1878లో సోమరాజు పురుషోత్తమదాసు అనే భక్తుడు పురుషోత్తపట్నం గ్రామంలో 917 ఎకరాల భూమిని వీలునామా ద్వారా రాసి ఇచ్చారు. ప్రస్తుతం ఈ భూమిలో 889.5 ఎకరాలు స్వామివారి పేరు మీద ఉంది. గత 70 ఏళ్లుగా ఈ భూములను ఆక్రమించుకోవడానికి అనేక ప్రయత్నాలు జరిగాయి. సుమారు 250 కేసుల్లో దేవస్థానానికే అనుకూలంగా కోర్టులు తీర్పులు ఇచ్చాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అన్ని ప్రభుత్వాలు ఆక్రమణలను నిలువరించాయి. అయితే, రాష్ట్ర విభజన తర్వాత పరిస్థితి పూర్తిగా మారిపోయింది. భద్రాచలం ఆలయం తెలంగాణలో ఉండగా, పురుషోత్తపట్నంలోని భూములు ఆంధ్రప్రదేశ్ పరిధిలోకి వెళ్లాయి. దీంతో రెండు రాష్ట్రాల ప్రభుత్వాల మధ్య సమన్వయం లోపించి, ఆలయ భూములపై పట్టు సడలింది. ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుని అక్రమార్కులు, స్థానిక నాయకుల అండదండలతో దేవాలయ భూములను కబ్జా చేస్తున్నారు. కొన్ని చోట్ల ఆక్రమణదారులు శాశ్వత నిర్మాణాలు కూడా చేపడుతున్నారు.

### ఈవో రమాదేవిపై దాడి...

ఆలయ భూములను రక్షించే ప్రయత్నంలో భాగంగా గతంలో భద్రాచలం ఆలయ ఈవో రమాదేవి పురుషోత్తపట్నంలోని భూములను సందర్శించినప్పుడు, అక్కడి గ్రామస్తులు ఆమెపై దాడికి దిగారు అక్రమంగా భూములను ఆక్రమించుకున్న వారు, ఆలయ అధికారులను అడ్డుకుని, విధులు నిర్వహించకుండా అడ్డుకున్నారని తెలుస్తోంది. ఈ ఘటన ఆలయ భూముల పరిరక్షణ ఎంత కష్టంగా మారిందో స్పష్టం చేస్తుంది.

### ప్రభుత్వాల నిస్సహాయతపై ఆగ్రహం...

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సైతం 2022లో భద్రాచలం ఆలయ భూములను రక్షించాలని, ఆక్రమణలను తొలగించాలని ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వం ఈ ఆదేశాలను పట్టించుకోలేదని, తెలంగాణ ప్రభుత్వం కూడా ఈ విషయంలో పెద్దగా చొరవ చూపలేదన్న విమర్శలు ఉన్నాయి. రెండు రాష్ట్రాల మధ్య సరిహద్దు సమస్యల కారణంగా, ఆలయ భూములు నిర్లక్ష్యానికి గురయ్యాయి. దీంతో విలువైన ఆస్తులు దేవుడి పేరిట ఉన్నా, అవి అన్యాక్రాంతం అవుతుండటం పట్ల భక్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### భక్తులు, ప్రజల ఆకాంక్ష...

భద్రాద్రి రామయ్య భూములు తరతరాలుగా స్వామివారి సేవకు, ఆలయ అభివృద్ధికి ఉపయోగపడతాయి. అలాంటి భూములు అక్రమార్కుల చేతుల్లోకి వెళ్లడం దారుణం అని భక్తులు వాపోతున్నారు. రెండు రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేసి, ఈ విలువైన ఆస్తులను కాపాడాలని, అన్యాక్రాంతమైన భూములను తిరిగి ఆలయానికి అప్పగించాలని డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే భవిష్యత్తులో ఆలయ నిర్వహణకు, అభివృద్ధికి నిధుల కొరత ఏర్పడే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. భద్రాచలం సీతారామచంద్రస్వామి భూముల పరిరక్షణ అనేది కేవలం ఆలయ సమస్య మాత్రమే కాదు, అది ధార్మిక ఆస్తుల రక్షణకు సంబంధించిన పెద్ద సవాలు. ఈ విషయంలో ప్రభుత్వాలు తక్షణమే స్పందించి, కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది..

# పార్టీ వారికే ఇల్లు.. అర్హులకు క'న్నీళ్లు'...

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 8, (ప్రజాజ్యోతి) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం ఆ పార్టీ నేతలకే ఇల్లు ..నిజమైన అర్హులకు క'న్నీల్లు' .. అన్న చందంగా అమలవుతోంది. ఈ పథకం అమలులో అసలైన నిరుపెదలకే న్యాయం చేకూర్చాలని నిబంధనలు ఉన్న.. ఆచరణలో మాత్రం తీవ్ర అన్యాయం జరుగుతోంది. గృహ నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల పెట్టుబడి సహాయం అందే ఈ పథకం అర్హుల ఎంపికను ప్రభుత్వ అధికారులకు కాకుండా, పార్టీ అనుచరులకు కట్టబెట్టడంతో.. బంధుత్వం, రాజకీయ, ఆర్థిక అనుబంధాల ఆధారంగా లబ్ధిదారులు ఎంపికవుతున్నారు. దీంతో కాంగ్రెస్ ప్రతిసారి పాలనలో ఎవర్ గ్రీన్ హిట్ గా నిలిచిపోయే ఈ పథకం ఈసారి అట్టర్ ఫ్లాప్ టాక్ ను సొంతం చేసుకొంటుంది.




### ఇందిరమ్మ ఇల్లు అంటేనే ..

ఇందిరమ్మ ఇల్లు అంటేనే కాంగ్రెస్ పార్టీకి ఆయు పట్టు లాంటి పథకం. ఈ పార్టీ ఎప్పుడూ అధికారంలోకి వచ్చిన ఈ పథకానికి ఒక ప్రత్యేక క్రేజ్ ఉంటుంది. అయితే కాంగ్రెస్, సిపిఐ పార్టీ నాయకుల హవ ఇప్పుడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వివాదాస్పదంగా మారింది. పథకం అసలైన ఉద్దేశం.. నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చాలన్నది కాగా, గ్రామ స్థాయిలో పార్టీ నాయకుల వెకిలి ప్రయోజనాలకు ఇది ఒక స్వార్థ సాధన పథకంగా మారి పోయిందన్న ఆరోపణలు విస్తృతంగా వినిపిస్తున్నాయి. ఇందులో ప్రధానంగా గ్రామ కమిటీలే అవకతవకలకు కేంద్రబిందువుగా మారారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కమిటీలు అర్హుల ఎంపికలో కుల, పార్టీ, బంధు, ఆర్థిక పక్షపాతం ప్రదర్శిస్తున్నట్టు పలు వర్గాలు ఆరోపిస్తున్నాయి. అయితే పై స్థాయి నాయకులూ కూడా ఈ పథకం ప్రయోజనాలను మళ్ళించి, దానిని పార్టీ పెట్టుబడి లాగా వినియోగిస్తున్నారని, ఇదంతా వారి దర్శకత్వంలోనే నడుస్తోందని విమర్శలు సైతం వెల్లువెత్తుతున్నాయి.

### కమ్యూనిస్టు అడ్డలోను ఆరోపణలు..

కొత్తగూడెం నియోజకవర్గంలో సీపీఐకి చెందిన ఎమ్మెల్యే ఉన్నప్పటికీ, ఇక్కడ కూడా పథకం దుర్వినియోగం వెలుగులోకి రావడం ఆందోళన కలిగిస్తోంది. "పేదల పార్టీ"గా ప్రసిద్ధి చెందిన కమ్యూనిస్టు పార్టీ పేదలకే పథకాలు అందించలేకపోతే ఇక ఎవరికీ..? అనే ప్రశ్న స్థానిక ప్రజల్లో ఊగిపోతోంది. స్థానికంగా సమాచారం ప్రకారం, ఒకరు సీపీఐ వ్యక్తి, మరొకరు కాంగ్రెస్ నేతగా ఉన్న ఇద్దరు గ్రామ కమిటీ సభ్యులు... "మీకు కొన్ని, మాకు కొన్ని" అంటూ పథకాన్ని అనుభవాల పంచకట్టు మాదిరిగా ఉపయోగించుకుంటున్నారు. ఫలితంగా, నిజంగా ఇంటి అవసరమున్న ఎన్నో కుటుంబాలు పక్కన పడుతూ, ఆస్తులున్న కుటుంబాలు అధికార పథకాన్ని అందుకుంటున్నాయి. దీనిపై లబ్ధిదారుల నిరసనలు ఉధృతమవుతున్నాయి. పలు గ్రామాల్లో దీనికి సంబంధించిన ఆందోళనలు, వాగ్వాదాలు కూడా చేలరగుతున్నాయి. జిల్లాలోని సుజతనగేర్ మండలం బేతంపూడి పంచాయితీలో గ్రామ కమిటీలు లబ్ది దారుల వద్ద నుండి రూ . 50 వేలు లంచం అడిగారని కొందరు నిరసనకు దిగడం ఈ ఆరోపణలకు ఆయువు పోస్తుంది .

### ప్రజాజ్యోతి పరిశీలనలో కొన్ని..

**టేకులపల్లిలో :** అన్నయ్య సింగరేణి జనరల్ మేనేజర్ [ అదే నియోగావర్గం లో ], తండ్రి మాజీ సర్పంచ్ . మొత్తంగా ఉన్న 40 ఎకరాలలో .. తమ్ముడుకి ప్రస్తుతానికి 1 / 3 వంతు అయిన ఇతనికి ఇందిరమ్మ ఇల్లు తలుపు తట్టింది .

**సుజాత్ నగర్:** ఓ తండ పంచాయతీలో మాజీ సర్పంచ్ [మహిళ] కు ఇద్దరు కొడుకులు. వాళ్లకు సుమారు పది ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. ఇద్దరిలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం. అయితే మరో కుమారుడు నిరుపేద అంటూ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారు. ఇందులో వాళ్ళు ఏమేరా నిరుపేదలో మాకు అర్థం కావడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు.

**పాల్వంచ రూరల్:** నాన్న కేటిపిఎస్ లో నెలకు రూ . 1.80 లక్షల వేతనం తో విధులు నిర్వహిస్తున్నారు . తమ్ముడు మరో ప్రభుత్వ ఉద్యోగి , అన్నయ్యకు ఆ ఊరి సెంటర్ లో మినరల్ వాటర్ ప్లాంట్ , కిరణ షాప్ , అక్కడే రూ . 25 లక్షలు విలువ చేసే స్థలము , మరో నలుగు ఎకరాలు వ్యవసాయ భూమి. కుటుంభం లో ఇద్దరికి ప్రభుత్వ ఉద్యోగం ఉండడం, ఇతగాడు [ అన్నయ ] కటిక పేదరికంలో కొట్టుమిట్టాడు తుండని ఎట్టకేలకు ఎర వేసి ఇంటి నిర్మాణానికి అర్హత పొందారు .

**పాల్వంచ రూరల్ :** పై లబ్ది దారుల పరిసరాల ప్రాంతంలోనే మరో ఆరుగురు కేటిపిఎస్ లో నౌకరిగా ఉన్నారు. ఒక్కో కుటుంబానికి నాలుగు నుండి 8 ఎకరాల వరకు వ్యవసాయ భూమి ఉంది. ఉద్యోగానికి విధిగా వీళ్ళు కాంగ్రెస్ పార్టీలో చోట నాయకుల పాత్ర వహిస్తారని వీరికి ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే అవకాశం లభించింది. ఇలాంటి లబ్దిదారులు జిల్లాలోనే కోకోల్లుగా ఉన్నారు.

### ప్రజల్లో ఆగ్రహం – విచారణకు డిమాండ్

పథకానికి సంబంధించి జిల్లాలో పూర్తి స్థాయి విచారణ జరిపించాలని, అర్హులైన వారికే మంజూరును నిర్ధారించాలన్న వాదన ఉధృతమవుతోంది. పంపిణీకి ముందుగా ఏర్పాటైన గ్రామ కమిటీలను అసలు అవగాహన లేని వ్యక్తులతో నింపడం, పార్టీ కేడర్ ప్రాతినిధ్యం ఎక్కువగా ఉండడం వల్ల వివక్ష, పక్షపాతం చోటు చేసుకున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. దీంతో ప్రజలు ఈ కమిటీలను పునఃపరిశీలించాల్సిన అవసరం ఉందని, స్వతంత్ర పర్యవేక్షణ కమిటీలు ఉండాలని డిమాండ్ చేస్తున్నారు. ఇది కేవలం స్థానిక సమస్య మాత్రమే కాక, ప్రభుత్వ నైతికతకు పరీక్షగా నిలుస్తుందని పౌరసంఘాలు ఈ అంశం పై అభిప్రాయపడుతున్నాయి. నిజమైన అర్హులకు అన్యాయం జరుగుతున్న ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో ఉండి పోయామని ఓ అధికారి తన ఆవేదనను వెళ్లబుచ్చుకున్నాడంటే .. జిల్లాలో పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకువచ్చు.

## హత్య ప్రయత్నం చేసిన వ్యక్తిపై కేసు నమోదు




**టేకులపల్లి,జూలై 08, ప్రజాజ్యోతి :** మండలంలోని కెసిఆర్ కాలనీకి చెందిన గుగులోత్ రవి అనే వ్యక్తి పై గతం రాత్రి డాల్ఫిన్ బేకరీ వద్ద బాబాయ్ కొడుకు అయినా గుగులోత్ వినోద్ కత్తితో దాడి చేసిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. టేకులపల్లి ఎస్సై రాజేందర్ తెలిపిన వివరాల ప్రకారం గత పది రోజుల నుంచి డబ్బులు విషయంలో వారిద్దరి మధ్య గొడవలు జరుగుతున్నాయి అని వారు తెలిపారు. ఎట్టి పరిస్థితులను నాకు డబ్బులు చాలా అవసరం ఉన్నదని రవి, వినోద్ ను అడగగా అది జీర్ణించుకోలేని వినోద్ సోమవారం రాత్రి కత్తితో రవిపై దాడి చేసి పొట్టపై పొడవుగా రక్తపు గాయాలు అయ్యాయని వారు తెలిపారు.టేకులపల్లి పోలీస్ స్టేషన్లో గూగులోత్ రవి భార్య వసంత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# ఆషాడం మాస గోరింటాకు పండుగ




**ఇల్లందు, జులై 8, ప్రజాజ్యోతి :** సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా వైసిఓఎ క్లబ్ లో లేడిస్ క్లబ్ అధ్యక్షురాలు శ్రీవాణి అధ్వర్యంలో మంగళవారం ఆషాడ మాస గోరింటాకు పండుగను నిర్వహించారు. ఈ సందర్భంగా సేవ అధ్యక్షురాలు వి.రమ మాట్లాడుతూ ఆషాడ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం మన సాంప్రదాయమని, మహిళల సౌభాగ్యానికి, ఆరోగ్యానికి మంచిదని పేర్కొన్నారు. గోరింటాకు పెట్టుకోవడం వల్ల శరీరంలోని వేడిని తగ్గిస్తుందని, వర్షాకాలంలో వచ్చే చర్మ సమస్యలు రాకుండా కాపాడుతుందన్నారు. గోరింటాకు వల్ల మహిళలకు అమ్మవారి అనుగ్రహం కలుగుతుందని మహిళలు నమ్ముతారని, ఇది మహిళల సౌందర్యాన్ని పెంచడమే కాకుండా వారి సాంప్రదాయాలు, నమ్మకాలను తెలియజేస్తుందని పేర్కొన్నారు.

## విజయవంతంగా అటల్ టింకరింగ్ ల్యాబ్ శిక్షణ శిబిరం



**భద్రాచలం టౌన్, జులై 8(ప్రజాజ్యోతి ) :** భద్రాచలం పట్టణంలోని నన్నపనేని మోహన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు రెండు రోజులపాటు అటల్ టింకరింగ్ ల్యాబ్ నిర్వహించారు. ఈ శిక్షణ శిబిరంలో సుమారు తొమ్మిది మండలాల నుండి పది పాఠశాలలకు సంబంధించిన సైన్స్ మ్యాథ్స్ కి సంబంధించిన ఉపాధ్యాయులు హాజరైనారు. ఈ శిక్షణ శిబిరంలో ఏఐ టెక్నాలజీ, డిజిటల్ టెక్నాలజీ కంప్యూటర్ టెక్నాలజీకి సంబంధించిన శిక్షణను ప్రయోగాల రూపంలో విద్యార్థులు ముందు ప్రదర్శించారు. విడిభాగాలతో కంప్యూటర్ రూపొందించడంతోపాటు త్రీడీ ప్రింటర్ తయారు చేయడంలో విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ శిబిరానికి ప్రధానోపాధ్యాయులు రేసు వెంకటేశ్వర్లు, ట్రైనర్లు గా నిరంజన్, శివ, కిషన్ పాల్గొన్నారు.

## వైభవంగా బంజారాల శీతల పండుగ ఉత్సవం




**పాల్వంచ (రూరల్),జూలై 08,ప్రజా జ్యోతి:** పట్టణ పరిధిలో కరకవాగు హేమలతండ లో బంజారాల ఆరాధ్య తొలి పండగ అయినటువంటి చిత్రపడాను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.బుధువారం పండగ సందర్భంగా గ్రామంలోని చిన్న,పెద్ద అని బేధం లేకుండా ముఖ్యంగా మహిళలు ఇంటి ఆడపడుచులు ఉదయాన్నే తల స్నానం చేసుకొని కాలనీలో ఉన్నటువంటి దేవత మూర్తులకి అత్యంత భక్తి శ్రద్ధలతో నైవేద్యం బోనం కొండలతో గ్రామం వీధులలో అంగరంగవైపున డప్పు వాయిద్యలతో మొక్కులు చెల్లించుకోవడం జరిగింది.అనాది గా వస్తున్నటువంటి బంజారాల ఆచారం ప్రకారం తొలకరి చిలుకలు మొదలైన జన్మది. వర్షాలు విరివిగా కురవాలని పంటలు పండాలని గ్రామంలో పాడిపంటలతో సుఖశాంతులతో అష్టైశ్వర్యాలతో అందరూ చల్లగా ఉండాలని గ్రామదేవతని వేడుకుంటారు.ఇంత టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్న గాని ఆచార సంప్రదాయాలను మర్చిపోకుండా నేటితరం కూడ సంబరంగా వేడుకలు నిర్వహించారు అని ఆ గ్రామంలో ఉన్న పెద్దలు ఆనందం వ్యక్తం చేశారు ఇలాంటి ఆచారాలు కొనసాగించాలని మానవతా సంబంధాలు బాంధవ్యాలు మెరుగుపడతాయని గుర్తు చేసుకుని.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,అజ్మీర స్త్రీలు,రమేష్ నాయక్ ఝాన్సీ,సునీత, దేవి, శ్రీహరి,రాజేష్ తేజ,మధు నాయక్,రవి,ధనుశ్రీ కార్తీక్, పాల్గొన్నారు.

## ప్రైవేటు కాలేజీల అడ్మిషన్ల పేరుతో అధిక ఫీజుల దోపిడీని వెంటనే అరికట్టాలి

- ఆకర్షణీయమైన బ్రోచర్లతో విద్యార్థులను మోసం చేస్తున్న కార్పొరేట్ కాలేజీల పై చర్యలు తీసుకోవాలి
- ప్రభుత్వ అనుమతులు లేని ప్రైవేటు కాలేజీలను వెంటనే సీజ్ చేయాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్ డిమాండ్

**భద్రాచలం టౌన్, జులై 8(ప్రజాజ్యోతి ):** భద్రాచలం ప్రైవేటు కాలేజీలు అడ్మిషన్ల పేరుతో విద్యా హక్కు చట్టానికి విరుద్ధంగా అక్రమంగా ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యం పై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం పట్టణ కేంద్రం లోని ఆ సంఘం కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ భద్రాచలం పట్టణం లో ప్రైవేటు కాలేజీలు అడ్మిషన్ల పేరుతో విద్యార్థులను, వారి తల్లి తండ్రుల ను ఆకర్షణీయమైన బ్రోచర్లతో విద్యార్థులను బురిడీ కొట్టిస్తున్న ప్రైవేటు కాలేజీల యాజమాన్యం పై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రైవేటు కాలేజీలు అడ్మిషన్ల పేరుతో యాజమాన్యం నకిలీ బ్రోచర్లతో ప్రచారం చేస్తుంటే విద్యా శాఖ అధికారులు నేటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడానికి గల కారణాలు ఏమిటోనని ప్రశ్నించారు.ఎటువంటి ప్రభుత్వ అనుమతుల లేని ప్రైవేటు కాలేజీలపై సంభందిత అధికారులు వెంటనే విచారణ జరిపించి సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలం లో ఆదివాసి విద్యార్థులే ఎక్కువ శాతం మంది విద్యార్థులు ఉన్నారని ఆదివాసి విద్యార్థులను కార్పొరేట్ కాలేజీలు యాజమాన్యం బురిడీ కొట్టించి ఆదివాసి విద్యార్థులను అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. కొన్ని ప్రైవేటు కాలేజీల యాజమాన్యం కొంతమంది విద్యార్థుల విలువైన సర్టిఫికెట్లు తమ దగ్గర ఉంచుకుని పెండింగ్ ఫీజులు చెల్లిస్తేనే సర్టిఫికెట్లు విద్యార్థుల చేతికి ఇస్తాం లేకుంటే ఇయ్యాం మీకు దిక్కు ఉన్న చోట చెప్పుకోండి అంటూ విద్యార్థులపై కొంత మంది కార్పొరేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు బుకయిస్తు ఆదివాసి విద్యార్థులను బెదిరిస్తున్నారు. ఇటువంటి సంఘటనలు మరలా జారకుండా కాలేజీల యాజమాన్యం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అనుమతులకు బిన్నంగా ప్రైవేటు కాలేజీలు నిర్వహిస్తున్న కాలేజీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.అనుమతులు ఉన్న కాలేజీలను డీస్ ప్లే పెట్టాలని మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని డిమాండ్ చేశారు.అనుమతులు లేని కాలేజీలను వెంటనే బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్ చేశారు. అమాయక ఆదివాసి విద్యార్థులను ర్యాంకుల పేరిట బురిడీ కొట్టిస్తున్నప్రైవేటు కాలేజీల యాజమాన్యం పై విద్యా హక్కు చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు కాలేజీలకు దీటుగా ప్రభుత్వ కాలేజీలను బలోపేతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.భద్రాచాలం పట్టణంలోని ప్రైవేటు కాలేజీలు అడ్మిషన్ల దాందా యదేచ్ఛగా నడిపిస్తుంటే విద్యా శాఖ అధికారులు నోరు మెదపక పోవాటం కారణాలు ఏమిటోనని అధికారులను ప్రశ్నించారు.విద్యా శాఖ అధికారులు తక్షణమే స్పందించి కార్పొరేట్ కాలేజీల పై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు విద్యాసంస్థల దోపిడీకి వ్యతిరేకంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులను పెద్ద ఎత్తున సమీకరించి ఉద్యమ పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సంపత్, చందద్రావు,కిరణ్,అశోక్ పాల్గొన్నారు.




## పిహెచ్డీ పట్టా అందుకున్న రఘు



**ఇల్లందు, జులై 8, ప్రజాజ్యోతి :** కాకతీయ విశ్వవిద్యాలయం లో జరిగిన 23వ స్నాతకోత్సవంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సుభాష్‌నగర్ ఇల్లందులో పిడిగా విధులు నిర్వహిస్తున్న రఘు పిహెచ్డీ పట్టాను గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ చేతుల అందుకున్నారు.వ్యాయామ విద్యలో ది ఎఫెక్ట్ ఆఫ్ ప్లేయోమెట్రిక్ ఎక్సర్సైజెస్ ఆన్ షాట్ పట్ పర్ఫామెన్స్ ఆన్ హై స్కూల్ బాయ్స్ ఆఫ్ ఖమ్మం డిస్ట్రిక్ట్ అనే అంశంలో ప్రొఫెసర్ డాక్టర్ మొయిజ్ అహ్మద్ పర్యవేక్షణలో చేసిన పరిశోధన గాను పిహెచ్డీ సాధించడం జరిగింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సుభాష్ నగర్ ఇల్లందు పిడి గా విధు లు నిర్వహిస్తున్న డాక్టర్ కె. రఘుకు డాక్టరేట్ రావడం పట్ల ప్రధానోపాధ్యా యులు ఎం. ఉమాశంకర్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అభినందించారు.

## ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు



**పాల్వంచ(రూరల్ ), జూలై 08,ప్రజా జ్యోతి:** పాండురంగాపురం తండా గిరి జన వాడలో స్వర్గీయ మాజీ దివంగత నేత రాజశేఖర్ రెడ్డి జయంతి జరపడం జరిగింది.గతంలో గిరిజనులకు ఎంతో సేవలు సేవలందించారు,పోడు భూములకి పట్టాలిచ్చిన వ్యక్తి,ఇందిరమ్మ ఇల్లు అందరికీ గతంలో ఆర్థిక సాయం చేశారు.ఇంతటి మహానేతను కొలిపోవడం ఆంధ్రప్రదేశ్ ప్రజల తీరని లోటును మిగిలిచ్చింది అని తెలిపారు.ఈ సందర్భంగా గిరిజన తండా లో స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి జయంతి జరుపుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాండురంగపురం తండా గ్రామపంచాయతీ మాజీ సర్పంచులు, మాజీ వార్డ్ మెంబర్లు, మాజీ ఎంపిటీసీలు,గ్రామ పెద్దలు, యూత్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ ఈవో పై దాడిని ఖండించిన భద్రాచలం టిడిపి

**భద్రాచలం టౌన్, జులై 8 (ప్రజాజ్యోతి ) :** మంగళవారం పురుషోత్తపట్నం గ్రామంలో భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి భూములు పరిరక్షించేందుకు వెల్లిన ఆలయ ఈ ఓ రమాదేవి , అర్చకులు, వారి సిబ్బందిపై దాడి చేయడానికి తెలుగుదేశం పార్టీ భద్రాచలం నియోజకవర్గం తీవ్రంగా ఖండించారు. దేవుడు భూమిని కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని, రాష్ట్రాలు విడిపోయినా మనందరం కలిసిమెలిసి దేవుడి భూములు రక్షించాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని అన్నారు.ఎవరైతే దాడి చేశారో వారిపై పోలీసు వారు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకులు కొడాలి శ్రీనివాసన్,కంభంపాటి సురేష్, కోనేరు రాము,కుంచాల రాజారామ్, అబ్బినేని శ్రీనివాసు,తాళ్లూరు చిట్టిబాబు, తదితరులు ఒక సంయుక్త ప్రకటనలో ఖండించారు.

## ఘనంగా సీత్ల భవాని పండుగ వేడుకలు




**ఇల్లందు, జులై 8, ప్రజాజ్యోతి:** తెలుగు రాష్ట్రాలలో బంజారా లు అత్యంత వైభవంగా జరుపుకునే సీత్ల భవాని పండుగను మంగళవారం మండలంలోని రాజీవ్ నగర్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ పండుగ వ్యవసాయం సాగు చేసే ప్రారంభ దశలో ప్రారంభమవుతుందని, దీనిని ఆషాడం మాసంలో ఒక మంగళవారం రోజున జరుపుకోవడం ఆనవాయితిగా వస్తుంది. ఈ కార్యక్రమంలో స్వరూప, మంగలి, పింకీ, భీమ, నాగుల్ పాషా, తులసి రామ్, రవిబాబు, రాజా తదితరులు పాల్గొన్నారు.



# యోగా... అనంతయ్య

## భద్రాద్రిలో ఉచిత యోగా శిక్షణ



**ప్రతిరోజు కొద్దిసేపు యోగా చేయడం వల్ల రోజంతా ఉల్లాసంగా ఉండటంతో పాటు .. ఎలాంటి అనారోగ్య సమస్యలనైనా ఇట్టే నయం చేస్తోంది . భద్రాచలం పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయ పార్కులో ఐటీసీ విశ్రాంత ఉద్యోగి , యోగ గురువు పూదోట అనంతయ్య పలువురితో యోగా సాధన చేయిస్తూ వారి జీవితాలను ఆనందమయంగా మార్చుతూ .. ఆరోగ్య భాగ్యాన్ని పెంపొందించేలా చేస్తున్నారు . అసాధ్యాలన్నింటినీ సుసాధ్యం చేస్తున్న మహోన్నత వ్యక్తి యోగ గురువు పూదోట అనంతయ్య పై ప్రజాజ్యోతి అందిస్తున్న ప్రత్యేక కథనం ..**

◆ భద్రాచలం, ప్రజాజ్యోతి



ప్రస్తుత ఉరుకులు, పరుగుల జీవితంలో మనిషి ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నారు. అటు వృత్తి పరంగా, ఇటు కుటుంబ పరంగా ఒత్తిళ్లకు లోనవుతూ.. మానసికంగా, శారీరకంగా కృంగిపోతున్నారు.. ఇక మారిన ఆహారపు అలవాట్లు.. వేళాపాళాలేని పనివేళలు ఆరోగ్యంపైనా తీవ్ర ప్రభావం చూపుతున్నాయి.. ఈ క్రమంలో ఆరోగ్య, మానసిక, శారీరక వంటి ఎలాంటి సమస్యలకైనా యోగా చక్కని పరిష్కార మార్గం చూపిస్తోంది. ప్రతి రోజు కొద్దిసేపు యోగా చేయడం వల్ల రోజంతా ఉల్లాసంగా ఉండటంతో పాటు.. ఎలాంటి అనారోగ్య సమస్యలనైనా ఇట్టే నయం చేస్తోంది. భద్రాచలం పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయ పార్కులో ఐటీసీ విశ్రాంత ఉద్యోగి ,యోగ గురువు పూదోట అనంతయ్య పలువురితో యోగా సాధన చేయిస్తూ వారి జీవితాలను ఆనందమయంగా మార్చుతూ .. ఆరోగ్య భాగ్యాన్ని పెంపొందించేలా చేస్తున్నారు. అసాధ్యాలన్నింటినీ సుసాధ్యం చేస్తున్న మహోన్నత వ్యక్తి యోగ గురువు పూదోట అనంతయ్య పై ప్రజాజ్యోతి అందిస్తున్న ప్రత్యేక కథనం.. భద్రాచలం పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయ పార్కును యోగా మందిరంగా మార్చుకొని పార్కుకు వచ్చే పాదచారులతో సాధన చేస్తున్నారు. కరోనా సమయంలో దాదాపు ఐదేళ్లుగా యోగా గురువు పూదోట అనంతయ్య గురూజీ ఆధ్వర్యంలో శిక్షణ తీసుకుంటున్నారు. యోగా అంటే సాధారణంగా శ్వాసను క్రమ బద్ధీకరించడం, శారీరక వ్యాయామం, శరీర కదలికలు మాత్రమే కాదు. యోగా మేధస్సు, ఆత్మకు సంబంధించిన శక్తిని పెంపొందించుకునే అద్భుతసులువైన ప్రక్రియ. విజ్ఞాన శాస్త్ర పరిభాషలో యోగా అంటే వ్యక్తుల పరిపూర్ణ జీవనసారం. ఇందులో జ్ఞాన, భక్తి, కర్మ, రాజ యోగాల మిళితమై ఉంటాయని . మనం వేసే ఆసనాలు రాజయోగమైతే వాటిద్వారా జ్ఞాన, భక్తి, కర్మ యోగాలను వ్యక్తిలో సమపాలల్లో ఉంచడానికి ఉపకరించేదని అర్థం అని . ప్రాచీన భారతంలో ఆయుర్వేద చికిత్సలో అనారోగ్యం నుంచి ఉపశమనానికి యోగాను ఔషధంలాలాంటిదని సాధకులకు అర్థమయ్యేలా చెప్పి ప్రతి రోజు ఉదయం 5.30నుంచి 7 గంటల వరకు పార్క్ లో యోగా సాధన చేపిస్తున్నారు .కరోనా సమయంలోను ఎవరు భయపడే పనిలేదని ధైర్యాన్ని ఇచ్చి ఆన్లైన్ లో యోగసాధన చేయించారు . ఐటీసీ ఉద్యోగిగా గా రిటైర్మెంట్ తీసుకున్న అనంతయ్య ప్రజలను యోగసాధనతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటె నేను ఆరోగ్యంగా ఉన్నట్లే అనే సంకల్పంతో యోగా శిక్షణపైనే సమయం కేటాయిస్తు న్నారు..

### యోగాతో ఆరోగ్యం:

**జి వి రమణ రెడ్డి (ప్రముఖ వ్యాపార వేత్త )**



యోగా ఆరోగ్యాన్ని కాపా డుతుంది. మనకు తెలియకుండా తీసుకునే ఆహారంలో విషపదార్థాలు ఉంటున్నాయి. దీంతో మధుమేహం, అధిక బరువు, గుండె జబ్బు వం టి వ్యాధులు సోకుతున్నాయి. ఫలితంగా 40 ఏళ్లకే వివిధ వ్యాధులతో మంచం పట్టాల్సిన పరిస్థితులు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో 2020 నుండి యోగ గురువు పూదోట అనంతయ్య పర్యవేక్షణలో రోజూ 1.30 నిమిషాలు యోగా చేస్తూ సంపూర్ణ ఆరోగ్యం గా ఉన్నాను . దీనిని ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలి.

### జీవితంలో యోగ భాగం కావాలి:

**రేపూరి రవీంద్ర నాథ్ (ఏవో ఎంపీడీఓ చర్ల )**



నేను 1990లో సోషల్ పంచాయతీ రాజ్ లో జాయిన్ అయ్యాను. యోగాలో సాధకునిగా, యోగా పోషకులుగా ఎన్నో కార్యా క్రమాల్లో పాల్గొన్నాను. చాలా మందికి యోగా గురించి అవగాహన కూడా కల్పించాను. దైనందిన జీవితంలో ప్రతి ఒక్కరూ యోగాను భాగస్వామ్యం చేసుకోవాలి.

### కొంత సమయం గడపాలి:

**గంజి వీరభద్రరావు (ఐటీసీ ఉద్యోగి )**



ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యానికి యోగా సాధన చేయాలి. ఎంతటి బిజీ లైఫ్ లోనూ కొంత సమయం యోగాకు కేటాయిస్తే జీవితాంతం చాలా ఆరోగ్యంగా ఉండగలుగుతాం. ఐటీసీ లో ఉద్యోగం చేస్తూ నిత్యం యోగ గురువు పూదోట అనంతయ్య పర్యవేక్షణలో 2020 నుంచి నేను యోగా సాధన చేస్తున్నాను.

### కరోనా తర్వాత నిత్యం:

**కసారినేని కిషోర్ (లైబ్రేరియన్ ప్రభుత్వ బీఈ డి కళాశాల )**



కరోనా తర్వాత నిత్యం యోగా సాధన చేస్తున్నాను. భద్రాచలం పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయ పార్కులో యోగ గురువు పూదోట అనంతయ్య పర్యవేక్షణలో ప్రాణా యామం, నడవడం వంటి క్రియలు చేస్తున్నాను. యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం పొందుతున్నాను. ప్రాచీన విద్య యోగాను అనుసరించాలి.

### ఆరోగ్యం పంచాలనే ఉద్దేశంతో:

**పూదోట అనంతయ్య (యోగ గురువు )**



కరోనా ను జయించి ప్రజలకు ఆరోగ్యం పంచాలనే ఉద్దేశంతోనే 2020 నుండి స్వచ్ఛందంగా ఉచిత యోగా తరగతులు నిర్వహిస్తున్నాం. భద్రాచలం పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయ పార్కులో ప్రత్యేక యోగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నాం. యోగ ద్వారా ఆరోగ్యంగా ఉంచాలన్నదే నా ముఖ్య ఉద్దేశం.







# మునగ సాగుతో ...
# రైతులకు బంగారు భవిష్యత్తు

**మునగ తోట లాభాలు తెలుసుకుంటున్న కలెక్టర్**

- రైతులకు తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు
- కట్టబోగ్గులతో కొత్త ఎరువులపై రైతులకు అవగాహన







**టేకులపల్లి,జూలై08, ప్రజాజ్యోతి :** వ్యవసాయంలో కొత్త మార్గాలను అన్వేషించే రైతులకు మునగ పంట ఇప్పుడు ఆర్థికదృష్టితోను, పోషకదృష్టితోను గొప్ప అవకాశంగా మారుతోంది. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు మార్కెట్లో ఉన్న స్థిరమైన డిమాండ్ కారణంగా రైతుల జీవితాల్లో కొత్త వెలుగు నింపుతుంద అని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. మంగళవారం మండలంలోని రాంపురం రైతు గాంధి సాగు చేస్తున్న మునగ తోటను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునగ సాగు రైతులకు వరం అని అన్నారు.మనం మన పొలంలో పని చేసుకుంటూ ఉపాధి హామీ పథకం ద్వారా కూలి రూపంలో, మెటీరియల్ రూపంలో మనకే డబ్బులు వచ్చే అద్భుతమైన అవకాశం మునగ సాగు ద్వారా లభిస్తుందని తెలిపారు.ఒక ఎకరానికి 1000 పాత తండా రైతు చేన్లో నాటారు అని తెలిపారు. ఈ రైతుకు బంగారు భవిష్యత్తు ఉందని తెలిపారు.మునగ చెట్టు పెరిగినకొద్ది కానీ సపోర్టుగా ఒక ఐరన్ పైపును అమర్చాలని వారు తెలిపారు.దానివలన చెట్టు వండిపోవడం గాని ఇరగడం గాని జరగదని తెలిపారు.అలా రైతు చేయడం వల్ల ఆ రైతుకు ఇంకా అధిక లాభం వచ్చే అవకాశం ఉందని తెలిపారు. గాలి దుమ్ము వలన మునగ చెట్లు విరిగిపోవడం ఎక్కువగా జరుగుతాయి. అందుకే రైతులకు ఐరన్ పైపులను గాని అమర్చడం వల్ల చెట్టు ఆరోగ్యకరంగా ఉండి లాభదాయకంగా తయారవుతుంది అని తెలిపారు. అంతే కాకుండా ఎండబెట్టిన ఆకుల పొడి ద్వారా, ఎండిన గింజల ద్వారా వచ్చే నూనె వలన అధిక ఆదాయం రైతులకు లభిస్తుందన్నారు. రైతులకు మునగ సాగుపై అవగాహన కల్పించాలని, ప్రతి వంద మంది రైతుల్లో కనీసం ఐదుగురు మునగ సాగు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి రైతు కనీసం ఒక్క ఎకరంలో మునగ సాగు చేపట్టేలా అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. మునగ సాగుకు రైతులు సన్నద్ధం కావాలని, లేకపోతే ఈ సీజన్ లో అవకాశం కోల్పోతామని వారు అన్నారు.ఈ సందర్భంగా రైతులు మునగసాగు చేయడంలో వచ్చే సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని కోరారు. కలుపు తీసేందుకు యంత్రాలు అందించాలని, మునగ ఆకు పొడి చేసే పరికరాలు అందించాలని కోరారు.పోషకాల గనిగా పేరు తెచ్చుకున్న మునగ.. రైతుల పాలిట కల్పవృక్షంగా విరాజిల్లుతున్నది. తిన్నవారికి ఆరోగ్యం, పండించిన వారికి లాభాలు అందిస్తున్నది. తక్కువ పెట్టుబడితోనే అధిక దిగుబడులు అందిస్తూ అన్నదాతల ఇంట సిరులు కురిపిస్తున్నది.మునగ చెట్టులో ప్రతీ భాగం ఉపయోగకరమైనదే. వీటి ఆకులు, కాయలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటి విత్తనాలను ఔషధ పరిశ్రమలలో వాడతారు. అందుకే, వీటికి మార్కెట్ లో భారీ డిమాండ్ ఉంటుంది. ఆరోగ్యపరంగానే కాకుండా, వ్యాపారపరంగానూ మునగను సాగు చేసేవారి సంఖ్య క్రమంగా పెరుగుతున్నది. ఇటీవలి పరిశోధనలతో ఏకవార్షిక రకాలు అంటే ఆరు నెలల్లోనే కాతకు వచ్చే రకాలు అందుబాటులోకి వచ్చాయి.

### కట్టబోగ్గులతో కొత్త ఎరువుల

పత్తి చేను గాని, వేరే ఇతర పంటల చేలల్లో ఒర్రెలు పడి నీటి ప్రవాహం జరుగుతున్న ప్రాంతంలో చేను చివరి భాగంలో పిరమిడ్ ఆకారంలో లోతుగా గోయ్యని తీసుకొని దానిలో లావు కర్రలను ముక్కలుగా తయారుచేసి ఆ గొయ్యిలో వేసుకొని నిప్పు పెట్టుకొని బొగ్గులుగా తయారైన తర్వాత మంటను అర్పాలి దానిలో ఆవు మూత్రము, మేకల పెంట కలుపుకున్నట్లయితే ఒక కొత్త ఎరువుగా తయారవుతుంది. తరువాత మన వ్యవసాయ క్షేత్రంలో వేసినటువంటి చెరువులు వరద రూపంలో వచ్చి ఆ గొయ్యిలో ఆగి కొత్త ఎరువుగా తయారవుతుంది.దాన్ని మరల మన పంటకు ఎరువుగా వాడుకోవచ్చని వారు తెలిపారు.మన పూర్వీకులు చేసినటువంటి వ్యవసాయంలో మనకు ఒక శాస్త్రవేత్తలు వచ్చి చెప్తేనే మనకి తెలిసే విధంగా ప్రస్తుత సమాజం తయారయింది. మన పెద్దవారిని గౌరవించి వారి సలహా సూచనలు తీసుకుని, పాతకాల వ్యవసాయం చేసే విధంగా మనందరం ముందుకు వెళ్లాలని వారు సూచించారు.ప్రతి గ్రామంలో ప్రతి ఇంటిలో నీరు నిల్వ ఉన్నచోట ఇంకుడు గుంట నిర్మాణాలను వెంటనే చేపట్టి వర్షాకాలంలో వ్యాధులు రాకుండా నీరు నిలవకుండా చూడాలని గ్రామస్తులను పంచాయతీ సిబ్బందిని ఆదేశించినారు.రైతులు కూరగాయల సాగువలన అధిక ఆదాయం పొందవచ్చునని తెలియజేసినారు .ప్రతి ఒక్కరూ ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన జీవనజ్యోతి బీమా యోజన ఇన్సూరెన్స్ పాలసీలను సిద్ధపరచుకోవాలనీ కోరినారు.బోర్ బావి ఉన్న ప్రతి రైతు ఫారం పాండ్ నిర్మాణాలను చేపట్టుకోవాలని తర్వాత వాటిలో అజల్ల పెంపకం కొరమీను చేపల పెంపకం బాతు పిల్లలు పెంపకం వంటివి కార్యక్రమాలు చేసుకోవాలని తద్వారా మీ కుటుంబాల ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి. మల్లేశ్వరి ,తాహసి ల్దార్ వీరభద్రం , మండల పంచాయతీ అధికారి జక్కుల గణేష్ గాంధీ, మండల వ్యవసాయ అధికారి అన్నపూర్ణ, ఉపాధి హామీ పథకం అదనపు కార్యక్రమా అధికారి కాళంగి శ్రీనివాస్, ఇందిరా క్రాంతి పదం అసిస్టెంట్ ప్రాజెక్టు అధికారి గణపవరం రవికుమార్, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ మొగిలి తిరుపతయ్య, కార్యదర్శ రాజశేఖర్, సీసీలు శ్రీలత, సునీల్ సాంకేతక సహాయకుడు సురేష్ఫీల్డ్ అసిస్టెంట్లు సాగర్ వ్యవ సాయ విస్తరణ అధికారి భాగ్యశ్రీ , మాజీ ఎంపీటీసీ, రైతులు హర్జ్య , గాంధీ, బాలు, బన్సీలాల్, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## భద్రత లేని భరోసా....

- మునిగాక పరామర్శలు వద్దు ముందే రక్షణ చర్యలు చేపట్టాలి
- సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు
- కూలిన రక్షణ గోడను పరిశీలించిన సిపిఐఎం బృందం.

**భద్రాచలం టౌన్, జులై 8(ప్రజాజ్యోతి) :** ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ భద్రాద్రి భద్రతకు భరోసా లేకుండా పోతుందని, మునిగాక రాజకీయాల కోసం పరామర్శలు చేయటం మాని ముందే రక్షణ చర్యలు చేపట్టాలని సిపిఐఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం కరకట్ట రక్షణ గోడ కూలిన ప్రదేశాన్ని సిపిఎం ఆధ్వర్యంలో మచ్చ వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా మచ్చ మాట్లాడుతూ కరకట్ట పైన 50 మీటర్ల మేర రక్షణ గోడ కూలిపోయినప్పటికీ జిల్లా మంత్రి తుమ్మల నాగేశ్వరావు భద్రాచలం పర్యటించి కూడా ఆ ప్రదేశాన్ని పరిశీలించకపోవడం లోతట్టు ప్రాంత ప్రజల పట్ల కాంగ్రెస్ నిర్లక్ష్య వైఖరి స్పష్టం చేస్తుందని అన్నారు. గతంలో రక్షణ గోడ ఉన్నప్పటికీ కొత్త కాలనీ ఏఎంసి కాలనీ అయ్యప్ప కాలనీ తదితర ప్రాంతాలు ముంపుకు గురవుతున్నాయని ఇప్పుడు ఆ గోడ సైతం పడిపోవడంతో ఆ ప్రాంత ప్రజల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలం ప్రారంభం కాకముందే కరకట్ట స్లుయిసులు కరకట్ట భద్రతపై అధ్యయనం చేయాలని సిపిఐఎం పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర చేసి అధికారుల దృష్టికి మంత్రుల దృష్టికి తీసుకువెళ్లిన ఇటు ప్రజాప్రతినిధులు గాని అధికారులు గానీ నిమ్మకు నీరు ఎత్తినట్టు వ్యవహరించిన ఫలితంగానే ఈరోజు పెను ప్రమాదం ముంచుకొస్తుందని మచ్చ స్పష్టం చేశారు. గోడ కూలిన అంశాన్ని ఇరిగేషన్ అధికారుల వద్ద ప్రస్తావిస్తే ఆంధ్ర భూభాగంలో పడిపోయిన గోడకి తెలంగాణ నిధులతో మరమ్మతులు చేయడం సాధ్యపడదని తేల్చి చెప్తున్నారని, గోడ ఆంధ్ర ప్రాంతాల్లో ఉన్న ముప్పు తెలంగాణకే వస్తుందన్న విషయం అధికారులు గుర్తించాలని ఆయన హితవు పలికారు. వెంటనే జిల్లా మంత్రులు ఉన్నత అధికారులు కరకట్టను పరిశీలించి రక్షణ గోడ నిర్మించడంతో పాటు కట్టపై వచ్చిన పగుళ్ల వద్ద మరమ్మతులు చేపట్టాలని అదే విధంగా కొత్త కాలనీ అయ్యప్ప కాలనీ స్లూ ఈజ్ లను మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. గతం కంటే ఈ సంవత్సరం అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ అధికారులు హెచ్చరిస్తున్న నేపథ్యంలో ముంపు కూడా అదే స్థాయిలో ఉంటుందని ఈ నేపథ్యంలో ముందస్తు జాగ్రత్త చర్యలను చేపట్టి లోతట్టు ప్రాంత ప్రజలను రక్షించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, కొలగాని బ్రహ్మచారి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి,పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకట రామారావు,పారేల్లి సంతోష్ కుమార్,పట్టణ కమిటీ సభ్యులు కుంజా శ్రీనివాస్, అజయ్ కుమార్, డివైఎఫ్ఐ నాయకులు సతీష్ బాబు,శాఖ కార్యదర్శి గోవర్ధన్ ఝూన్సీ, ఎర్రంశెట్టి పూర్ణిమ,స్థానికులు లంబ రమణ, సాయి దేవి ఉమారెడ్డి,కళావతి పాల్గొన్నారు.



## సమ్మెకు సన్నద్ధమవుతున్న ఏఐటియుసి




**ఇల్లందు, జులై 8, ప్రజాజ్యోతి:** జూన్ 9న జరిగే సార్వత్రిక సమ్మెను విజయ వంతం చేయాలని ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కె. సారయ్య అన్నా రు. మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభు త్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జులై 9న కార్మిక సంఘాలు తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సిపిఐ, అనుబంధ సంఘా లు సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. కార్పొరేట్ పెట్టుబడిదారుల ప్రయోజనాలు నెరవేర్చేందుకు కార్మిక వ్యతిరేక 4 లేబర్ కొడ్లు తీసుకురావడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పరిశ్రమల అమ్మకాలను నిలిపివేయాలని, సమాన పనికి సమాన వేతనం కల్పించాలని, ఉపాధి కూలీలకు 200 రోజులు పని కల్పించి రోజుకు రూ. 600ల కూలి ఇవ్వాలని, రైతాంగం పని నుంచి అన్ని పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. జులై 9న జరిగే సార్వత్రిక సమ్మెలో కష్టజీవులందరూ పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి యండి. నజీర్ అహ్మద్, ఏఐటీయూసీ ఉపాధ్యక్షులు దాసరి రాజారాం, పట్టణ, మండల కార్య దర్శులు బాస శ్రీనివాస్, ఉడుత అయిలయ్య, నాయకులు బంధం నాగయ్య, సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడే దేశవ్యాపిత సమ్మె



**టేకులపల్లి,జూలై 08, ప్రజాజ్యోతి:** కార్మిక,ఉద్యోగ,రైతాంగ, ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ జులై 9న నిర్వహించే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు), అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్ ) నాయకులు మంగళవారం టేకులపల్లి, బోడులో విస్తృత ప్రచారం నిర్వహించారు. మండలంలోని ఎస్ బి ఐ,ప్రాథమిక సహకార సంఘం,డిసిసిబి,తెలంగాణ గ్రామీణ బ్యాంకు,పోస్ట్ ఆఫీస్, తదితర ప్రభుత్వ రంగ సంస్థల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి. ప్రసాద్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకు వస్తున్న కార్మిక. ఉద్యోగ.. రైతంగా .ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా జరిగే సమ్మె కేంద్ర ప్రభుత్వానికి ఒక గుణపాఠం కావాలని పిలుపునిచ్చారు.కార్మిక వ్యతిరేక విధానాలను పార్లమెంట్లో మెజారిటీ ఉందని అమలులోకి పూనుకుంటే దేశ కార్మిక వర్గం ఎలా బుద్ధి చెబుతుందో ఈ సమ్మె ద్వారా కేంద్ర ప్రభుత్వానికి తెలిసి రావాలని కోరారు .ఎనిమిది గంటల పని విధానం రద్దుచేసి 10:00గంటల పని చేయాలనే జీవో నెంబర్ 282 ను రద్దు చేయాలని అన్నారు. కాంట్రాక్టు, అవుట్,సోర్సింగ్ గ్రామపంచాయతీ వర్కర్స్ కు కనీస వేతనం 26,000 ఇవ్వాలని కాంట్రాక్టు కార్మికులను గ్రామపంచాయతీ కార్మికులను పేర్మినెంట్ చేయాలని అన్నారు. గ్రామపంచాయతీలో అమలవుతున్న మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. హమాలి, భవన నిర్మాణం రంగాలకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు.సంఘటిత, అసంఘటిత కార్మిక వర్గం పట్టుదలతో సమ్మెను జయప్రదం చేయాలనివారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు భూక్య హర్జ్య,మండల అధ్యక్ష కార్యదర్శులు ఎట్టి నరసింహారావు, గుగులోతు రామచంద్ ,ఆంగోతు బాలు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## శీతల పండుగతో ప్రకృతి దేవతలకు మహానైవేద్యం

- బాబూజీ తండాలో ఘనంగా బంజారాల సంబురాలు





**లక్ష్మీదేవిపల్లి జులై 08, ప్రజాజ్యోతి :** బంజారాల ప్రకృతి పండుగగా గుర్తింపు పొందిన శీతల పండుగను బాబూజీ తండా గ్రామంలో గిరిజనులు సంప్రదాయబ ద్ధంగా ఘనంగా నిర్వహించారు. తరతరాలుగా సాగుతున్న ఈ పండుగలో, ప్రకృతి దేవతలకు కృతజ్ఞతలు తెలిపేందుకు, గ్రామస్తులు ఆనందోత్సాహాలతో పాల్గొ న్నారు.వర్షాలు సమృద్ధిగా కురవాలని, చెరువులు, కుంటలు నిండాలని, పంటచేలు బాగా పండాలని, పాడిపరిశ్రమ అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ – బంజారా గిరి జనులు సాతిభవాని, సీతల తల్లుల పూజలు నిర్వహించారు. దేవతల ఆనుగ్ర హంతో పల్లెలు పచ్చదనంతో కళ కళలాడాలని భక్తిపూర్వకంగా ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా సాంప్రదాయ నృత్యాలు, డప్పుల వాయిద్యాలు తండా మొత్తాన్ని మార్మోగించాయి. మేకలను బలిగా ఇస్తూ, ప్రత్యేక పూజలు నిర్వహించి, దేవతలకు నైవేద్యం సమర్పించారు. అనంతరం మేకల పేగుల మీద పాదాలు వేసుకుంటూ గ్రామస్తులు తమ నమ్మకాలను ప్రతిఫలించే విధంగా పండుగను జరుపుకున్నారు. ఈ ఉత్సవంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, చిన్నారులు ఎంతో ఉ త్సా హంగా పాల్గొన్నారు. తమ సంప్రదాయాన్ని నిలుపుకుంటూ, భవిష్యత్ తరాలకు అందించాలన్న లక్ష్యంతో ప్రతి ఒక్కరూ సంతుష్టిగా పండుగను జరుపుకున్నారు.

# పిల్లల సంరక్షణ మన అందరి భాద్యత

- కలెక్టర్ జితేష్ వి. పాటిల్






**కొత్తగూడెం కలెక్టరేట్, జులై 8, ప్రజా జ్యోతి**

జిల్లా బాలల సంరక్షణ యూనిట్ డి సి పి యు సమావేశాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధ్యక్షతన మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మాట్లాడుతూ జిల్లాను బాల కార్మిక రహిత జిల్లాగా ఉండాలని, మారుమూల ప్రాంతాల ప్రజలకు దీనిపై అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని కోళ్ల ఫామ్స్,ఇటుక బట్టీలు , షాపింగ్ మాల్ లో తదితర అన్నిచోట్ల తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. మణుగూరు లో నిర్వహిస్తున్న బాలల సంరక్షణ గృహం జిల్లా కేంద్రం కి దూరంగా ఉండటం వలన పర్యవేక్షించడానికి అనువుగా లేదని జిల్లా కేంద్రంలో కొత్తగూడెంలో బాలల సంరక్షణ గృ హం ఏర్పాటుకు ప్రణాళికల రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం మణుగూరు లో ఉన్న బాలల సంరక్షణ గృహమును సిడిపిఓ కార్యాలయంగా మార్చాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలోని బాలల సంరక్షణ గృహంలో పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని, సంరక్షణ గృహాలలో నెలకొన్న సమస్యలు , వాటి పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యలపై వారంలోగా సమగ్ర నివేదిక అందించాలని వెంటనే సమస్యలు పరిష్కరిస్తామన్నారు, సంరక్షణ గృహాలలో పిల్లల ఆరోగ్య పై శ్రద్ధ చూపించాలని, ఏదైనా పెద్ద ఆరోగ్య సమస్యలు పిల్లలకు ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పిల్లలకు నెలకి ఒకసారి వైద్య పరీక్షలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో బాల్య వివాహాలు అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని పాఠశాలల్లో విద్యార్థినిల హాజరు పర్యవేక్షించాలని ఎవరైతే పది రోజుల కంటే ఎక్కువ సెలవులు ఉన్నాయో అట్టి విద్యార్థినిలను ఆరోగ్య సమస్య లేదా వివాహం ఏమైనా జరిగిందా అని విచారణ చేపట్టాలని అధికారులు ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పిల్లల సంరక్షణ చేపట్టాలని, పిల్లల సంరక్షణ మన అందరి బాధ్యత అని ఆయన అన్నారు.

### జిల్లాలో ఎన్ని పోక్సో కేసులు

నమోదయ్యాయి, జిల్లా స్థాయి, మండల, గ్రామ స్థాయిలలో నమోదు అయిన కేసుల పూర్తి వివరాలను వారం రోజులలోగా నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ నివేదికల ద్వారా ఏ ప్రాంతంలో అయితే ఎక్కువ పోక్సో కేసు నమోదు అయ్యాయో ఆ ప్రాంతంలో అవగాహన సదస్సులు, సీసీ కెమెరాల ఏర్పాటు వంటి చర్యలు చేపడతామని కలెక్టర్ అన్నారు.

చైల్డ్ హెల్ప్ లైన్ కు వచ్చే ఫిర్యాదుల ను జిల్లా, మండల , గ్రామ స్థాయిలో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా చైల్డ్ హెల్ప్ లైన్ అధికారులు ప్రతి నెల మొదటి వారంలో జిల్లాలోని అన్ని పాఠశాలలు, హాస్టల్స్ ల హెడ్మాస్టర్లు ,వార్డెన్ లకు ఫోన్ చేసి పాఠశాలలో ఎవరైనా లైంగిక వేధింపులకు గురి అయ్యారా, ఉపాధ్యాయులు పిల్లలను కొట్టడం వంటి చర్యలకు పాల్పడుతున్నారా అని అడిగి,విద్యార్థుల పూర్తి బాధ్యత హెడ్మాస్టర్ లది మరియు హాస్టల్ వార్డెన్ లదే అని స్పష్టం చేయాలన్నారు. ఎవరైనా అటువంటి చర్యలకు పడితే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. అనంతరం చైల్డ్ హెల్ప్ లైన్ 1098 పోస్టర్ను ఆవిష్కరించారు.

ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి జయలక్ష్మి , సిపిఓ సంజీవ రావు, మహిళా శిశు , వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి లెనీనా,బీసీ సంక్షేమ శాఖ అధికారి ఇందిరా ,ఐటీ కోర్ సిఐ రాము సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ నమోదు కార్యక్రమానికి సిద్ధంగా ఉంచిన కౌంటర్లు

- నేటి నుండి ప్రారంభమయ్యే మెగా ఆధార్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి
- మెగా ఆధార్ క్యాంప్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి
- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**కొత్తగూడెం కలెక్టరేట్, జులై 8, ప్రజా జ్యోతి :** ఆధార్ కార్డులో అవసరమైన వివరాల సవరణలు చేసుకునేందుకు ప్రత్యేకంగా నిర్వహిస్తున్న మేగా ఆధార్ క్యాంపును సద్వినియోగపరుచుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై 9 ,10 తేదీల్లో కలెక్టర్ కార్యాలయం లో ఈ క్యాంపులు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఆధార్ క్యాంపులకు విచ్చేసే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేకంగా కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజల సందేహాలు , ఆధార్ కార్డుల సవరణకు తగిన సిబ్బందిని అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. కావున ప్రజలు ఆధార్ కార్డులో తప్పులున్నవారు,కొత్త సమాచారం జత చేయాలనుకునేవారు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ ఆధార్ క్యాంపులో పలు సేవలు అందుబాటులో ఉంటాయన్నారు . వాటిలో పేరు మార్పు లేదా సవరణ, పుట్టిన తేది సవరణ, లింగం మార్పు, చిరునామా సవరణ, మొబైల్ నంబర్ అప్డేట్, ఫోటో అప్డేట్, బయోమెట్రిక్ అప్డేట్, తల్లిదండ్రుల పేర్లను జోడించడం వంటి సేవలు ఉన్నాయి అని తెలిపారు . ప్రత్యేకంగా 5 ,15 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు బయోమెట్రిక్ వివరాలు తప్పనిసరిగా నవీకరించాల్సి ఉంటుందన్నారు. అదేవిధంగా 0–5 ఏళ్ల పిల్లల ఆధార్‌లో తల్లిదండ్రుల పేర్లను జతచేసే అవకాశం కూడా ఈ క్యాంపులో కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కొన్ని వివరాలు ఆన్‌లైన్ ద్వారా అప్డేట్ చేయవచ్చు, మరికొన్ని మాత్రం ఆధార్ సేవా కేంద్రం నుంచే చేయాల్సి ఉంటుందని, ఉదాహరణకు, చిరునామా మార్పు ఆన్‌లైన్‌లో సాధ్యపడుతుంది కానీ మొబైల్ నంబర్ లేదా పుట్టిన తేది సవరణ వంటి సేవలు కేవలం ఆధార్ సేవా కేంద్రాల్లోనే చేయాలి. కొన్ని సవరణలకు జీవితంలో ఒక్కసారే అవకాశం ఉంటుందని అయన స్పష్టం చేశారు. రాష్ట్రస్థాయి బృందం ఈ కేంద్రంలో అందుబాటులో ఉన్నందున దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న ఆధార్ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని కలెక్టర్ తెలిపారు.కావున ఆధార్ డేటాలో ఏవైనా సవరణలు చేయించుకోవాలనుకుంటున్న జిల్లావాసులు తప్పక ఈ మేగా ఆధార్ క్యాంపులను సందర్శించాలని, నవీకరణకు లేదా సవరణకు అవసరమైన పత్రాలను తీసుకువచ్చి తమ వివరాలను నవీకరణ చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

## ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు



**టేకులపల్లి,జూలై08,ప్రజాజ్యోతి :** ఉమ్మడి ఏపీ మాజీ సీఎం, దివంగత నేత వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా మంగళవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని బోడు ఎక్స్ రోడ్డు నందు రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి కేక్ కట్ చేశారు. ప్రజలకు, అభిమానులకు, కార్యకర్తలకు పండ్లు స్వీటు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ మండల అధ్యక్షులు దేవానాయక్, నాయకులు రెడ్యానాయక్, పోశాలు, మధురెడ్డీ, వీరభద్రం, సంజయ్,లక్ష్మయ్య, భూక్యా సర్దార్, బానోత్ రవి, గాంధీ, సేవ్యా,శేఖర్, సునీల్, సుధీప్ తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ యూనివర్సిటీ 23 వ స్నాతకోత్సవ వేడుకల్లో పాలకమండలి సభ్యుడిగా గొల్లపూడి జగదీష్ హాజరు

- త్రివేణి - కృష్ణవేణి సంస్థలకు గౌరవం






**లక్ష్మీదేవిపల్లి , జూలై 8 ప్రజాజ్యోతి:** వరంగల్‌లోని కాకతీయ యూనివర్సిటీ 23వ స్నాతకోత్సవం సోమవారం ఉదయం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ గవర్నర్ శ్రీ జిష్ణుదేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరై, పీహెచ్‌డీ పట్టాలను, గోల్డ్ మెడల్స్‌ను విజేతలకు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ పాలక మండలి సమావేశం కూడా జరిగింది.పాలక మండలిలో సభ్యులుగా ఉన్న కొత్తగూడెం త్రివేణి – కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్, కృష్ణవేణి డిగ్రీ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గొల్లపూడి జగదీశ్ గవర్నర్‌తో సమావేశమయ్యారు. విద్యా రంగంలో సుదీర్ఘ అనుభవం కలిగిన జగదీశ్, యూనివర్సిటీ అభివృద్ధికి తన సలహాలు, సూచనల ద్వారా పాలక మండలిలో చురుకైన పాత్ర పోషిస్తున్నారు.ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని విద్యాభిమానులు జగదీశ్‌ను అభినందిస్తూ, మరింత ఉన్నత స్థాయిలో సేవలందించాలని ఆకాంక్షించారు. విద్యా ప్రమాణాలు పెరగాలి, విద్యార్థులకు మెరుగైన అవకాశాలు అందాలి అనే లక్ష్యంతో తన ప్రయత్నాలు కొనసాగుతాయని జగదీశ్ అన్నారు.స్నాతకోత్సవంలో యూనివర్సిటీ వీసీ ఆచార్య కె. ప్రతాపరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం తదితరులు పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా త్రివేణి – కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్లు మాచవరపు కోటేశ్వరరావు, గొల్లపూడి వీరేంద్ర చౌదరి, యార్లగడ్డ వెంకటేశ్వరరావు తదితరులు జగదీశ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# పలుచోట్ల ఘనంగా సీత్లా పండుగ

- గిరిజన తండాలలో సంప్రదాయం ప్రకారం వేడుకలు
- దేవతా మూర్తులకు బెల్లంతో కూడిన నైవేద్యాల సమర్పణ









**టేకులపల్లి,జూలై08, ప్రజాజ్యోతి:** గిరిజన సంప్రదాయ దుస్తులు ధరించి మండం లోని పలు గిరిజన తండాలో యువతులు విద్యార్థినులు తలపై గోధుమ లతో తయా రు చేసిన బతుకమ్మలను నెత్తిన ఎత్తుకొని నృత్యాలు చేస్తు సీత్లా పండగ వేడుకలను ఆనందోత్సహాల మధ్య మంగళవారం జరుపు కున్నారు. పండగ చేయడం వల్ల పాడిపంటలు సమృద్ధిగా పండు తాయని, పెళ్లీడుకు వచ్చిన యువతులకు వరుడు దొరకాలని ఈ పండగ ను గిరిజన సంప్రదాయ పద్ధతిలో నిర్వహించుకోన్నారు. వనంలోని ఏడుగురు భవాని మాతలకు ప్రత్యేక పూజలు చేసిన గిరిజన పెద్దలు నైవేద్యాన్ని సమర్పించి బోగ్ బండార్‌ను నిర్వహించారు. ఈయేడు వానలు బాగా పడి పంటలు బాగా పండాలని, పశుసంపద బాగా వృద్ధి చెంది ప్రజలందరు ఆయురారోగ్యాలతో తులతూ గాలని దేవతలను వేడుకుంటు పాటలు పాడారు.ప్రతీ కుటుంబం అడ వికి వెళ్లి వనబోజనాలను, సహపంక్తి బోజనాలు చేశారు. మహిళ లు పెద్ద సంఖ్యలో సంప్రదాయ నృత్యాలు చేస్తు తండాసమీపంలో కొలవుదీరిన గిరిజనుల ఆరాధ్యదైవాల (ఏడుగురు దేవతా మూర్తులు) గద్దె వద్దకు చేరుకుని బెల్లంతో తయారుచేసిన నైవేద్యాలు సమర్పిస్తారు. అనంతరం కోళ్లు మేకలను వాళ్లకు బలిచ్చి సత్త దర్పణం చేశాక పశువులను వాటి పైనుంచి దాటించారు. గ్రామం సుభిక్షంగా ఉండాలని, పశుపక్ష్యాదులు ఆరోగ్యంగా ఉండాలని, వర్షాలు బాగా కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని, తమకు జీవనాధారంగా నిలుస్తున్న పాడిపశువులు ఆరోగ్యాంగా ఉండాలని ప్రత్యేక పూజలతో దేవతామూర్తులను వేడుకున్నారు.ఈ సందర్భంగా బలిహరణ చేసి దానిపై నుంచి పశువులను దాటించారు.

# భద్రాచలం ఈఓ రమాదేవిగారిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

- పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పరిమి. శ్రీనివాస రావు



భద్రాచలం ,జూలై 8,ప్రజాజ్యోతి :భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఈఓ శ్రీమతి రమాదేవి పై గ్రామస్థులు దాడికి పాల్పడడాన్ని భద్రాచలం పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుపరిమి. శ్రీనివాస రావు తీవ్రంగా ఖండిస్తూ ప్రకటన విడుదల చేశారు. మంగళవారం నాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పురుషోత్తపట్నంలో గల దేవస్థానం భూమిలోఅక్రమ నిర్మాణాలను అడ్డుకునేందుకు ప్రయత్నించిన ఈఓపై దాడికి దిగడం, ఆమె స్పృహతప్పి పడిపోవడంతో ఆసుపత్రికి తరలించాల్సి రావడం అత్యంత బాధాకరం మరియు దారుణం.ప్రభుత్వ ఉద్యోగులు, ముఖ్యంగా మహిళా అధికారులు తమ విధులను నిర్వర్తిస్తున్నప్పుడు ఇలాంటి దాడులకు గురికావడం సమాజానికి మంచిది కాదు. న్యాయబద్ధంగా, చట్టబద్ధంగా విధులు నిర్వర్తించే అధికారులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది. దేవస్థానం భూములను దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలోకి తీసుకురావాలని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో, ఆ ఆదేశాలను అమలు చేసే ప్రయత్నంలో భాగంగానే ఈఓ చర్యలు తీసుకున్నారు.ఈ దాడికి పాల్పడిన వారిని వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని పట్టణ కాంగ్రెస్ కమిటీ డిమాండ్ చేస్తోంది. భవిష్యత్తులో ఇలాంటి సంఘ టనలు పునరావృతం కాకుండా చూడటానికి తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ప్రభుత్వ ఉద్యోగులపై మనోధైర్యాన్ని దెబ్బతీసే ఇలాంటి చర్యలను కాంగ్రెస్ పార్టీ నాయకులుగా మేము ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేస్తున్నాం అని అయన అన్నారు.

## పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి

**భద్రాచలం టౌన్, జులై 8(ప్రజాజ్యోతి):** భద్రాచలం: పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం మండల పరిధిలోని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఐటిడిఏ ఏఓ రాంబాబు కి వినతిపత్రం అందజేశారు. రవీందర్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ 8,158 వేల కోట్ల రూపాయల పెండింగ్ బకాయిలను వెంటనే ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యార్థులు ఉన్నత చదువులకి వెళ్లకుండా నష్టపోతున్నారని అన్నారు. స్కాలర్షిప్ ఫీజు రి యంబర్స్మెంట్ బకాయిలు ప్రభుత్వం చెల్లించకపోవడంతో కాలేజీలు సర్టిఫికెట్లు వి ద్యార్థులకు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. సర్టిఫికెట్ల కోసం కాలేజీల యజమాన్యం డబ్బులు డిమాండ్ చేస్తూ విద్యార్థులను వేధిస్తున్నారని అన్నారు. అనేక సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్నస్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే చెల్లించలేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులను పెద్ద ఎత్తున సమీకరించి పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ అడ్మిషన్ లకు దరఖాస్తులు ఆహ్వానం

**కొత్తగూడెం కలెక్టరేట్, జులై 8, ప్రజా జ్యోతి:** తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ 2025– 26 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాలు పొందేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ ఏ ఐ కోఆర్డినేటర్ జి భాస్కర్ రావు మంగళవారం తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుపై ఆసక్తి ఉండి సాంప్ర దాయ వాతావరణం లో పాఠశాలకు, కాలేజీకి వెళ్లి చదువుకోలేని గృహిణి లు, వ్యాపారస్తులు, ఉద్యోగం లో ప్రమోషన్ పొందగోరే వారు ఈ ఓపెన్ స్కూల్ విద్యా విధానము ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు ,అపరాధ రుసుము లేకుండా ఈనెల 11వ తేదీ వరకు ప్రవేశములు పొందవచ్చునని పేర్కొన్నారు. ప్రవేశములు పొందిన వారికి సెలవు దినాలలో అవగాహనా తరగతులు నిర్వహించ బడతాయని, సులభంగా ఉత్తీర్ణత సాధించే అవకాశం కలదని తెలియజేశారు. ఆసక్తిగల అభ్యాసకులు మరిన్ని వివరాలకు 9866806532 నంబర్ ను సంప్రదించాలని కోరినారు.

# భద్రాచలం ఈఓ రమాదేవిగారిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం: టీజీవోస్

**భద్రాచలం ,జూలై 8,ప్రజాజ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీజీవోస్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షురాలు , భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఈఓ రమాదేవిపై గ్రామస్థులు దాడికి పాల్పడడాన్ని తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ భద్రాద్రి జిల్లా శాఖ అధ్యక్షులు సంగం వెంకట పుల్లయ్య, కార్యదర్శి యు. మహేష్ తీవ్రంగా ఖండిస్తూ ప్రకటన విడుదల చేశారు. మంగళవారం నాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పురుషోత్తపట్నంలో గల దేవస్థానం భూమిలోఅక్రమ నిర్మాణాలను అడ్డుకునేందుకు ప్రయత్నించిన ఈఓపై దాడికి దిగడం, ఆమె స్పృహతప్పి పడిపోవడంతో ఆసుపత్రికి తరలించాల్సి రావడం అత్యంత బాధాకరం మరియు దారుణం. ప్రభుత్వ ఉద్యోగులు, ముఖ్యంగా మహిళా అధికారులు తమ విధులను నిర్వర్తిస్తున్నప్పుడు ఇలాంటి దాడులకు గురికావడం సమాజానికి మంచిది కాదు. న్యాయబద్ధంగా, చట్టబద్ధంగా విధులు నిర్వర్తించే అధికారులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది. దేవస్థానం భూములను దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలోకి తీసుకురావాలని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో, ఆ ఆదేశాలను అమలు చేసే ప్రయత్నంలో భాగంగానే ఈఓ చర్యలు తీసుకున్నారు.ఈ దాడికి పాల్పడిన వారిని వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని టీజీఓస్ భద్రాద్రి జిల్లా శాఖ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తోంది. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడటానికి తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ప్రభుత్వ ఉద్యోగుల మనోధైర్యాన్ని దెబ్బతీసే ఇలాంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేస్తున్నాం. భద్రాద్రి జిల్లా ఉద్యోగులందరం ఈఓ రమాదేవికి సంపూర్ణ మద్దతు తెలుపుతూ, ఆమెకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని తెలియజేశారు.

# ఆలయ ఈఓ పై దాడి తీవ్రంగా ఖండిస్తున్నా : ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం



**భద్రాచలం ,జూలై 8,ప్రజాజ్యోతి :** పురుషోత్తపట్నంలో జరిగిన ఘర్షణ తోపులాట టెంపుల్ ఈవో రమాదేవి గారి మీద దాడిని ఖండించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఖండించారు .మంగళవారం పురుషోత్తపట్నంలో జరిగిన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయ ఈవో రమాదేవి మీద ,అధికారుల పై పురుషోత్తపట్నం గ్రామస్తులు చేయి చేసుకోవడం చాలా బాధాకరమని అన్నారు .అనంతరం కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఈవో రమాదేవి ని పరామర్శించి,ధైర్యం చెప్పారు. అక్కడ జరిగిన విషయాలను అడిగి తెలుసుకొని వారిపై కఠిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న కలలు కన్న సమాజానికై ప్రతి ఒక్కరు కృషి చేయాలి

- రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య



**భద్రాచలం , జూలై 8 ,ప్రజాజ్యోతి :** రాజన్న కలలు కన్నా సమాజానికకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పదవి వీరయ్య పిలుపునిచ్చారు.
మ ంగ ళ వార ం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ఆర్ సాధారణ ప్రజల జీవితం లో వెలుగు నింపిన నాయకుడని, ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ,, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాల ద్వారా లక్షల మందికి భరోసా కలిగించారని కొనియాడారు. ఆయన చూపిన మార్గం నేటి పాలకులు అనుసరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతిరాల రవికుమార్, కొమ్మనపల్లి ఆదినారాయణ, అడబాల వెంకటేశ్వరరావు, బంధం శ్రీనివాస్ గౌడ్, తమ్మళ్ళ వెంకటేశ్వరరావు, మహిళా నాయకులు సరిత, పద్మప్రియ, జయమ్మ, యువజన నాయకులు చింతిరాల సుధీర్, అరుణ్, వరుణ్, సాంబశివరావు, కాపుల యేసు, కొండా సతీష్, సేవాదళ్ నాయకులు రామ్మోహన్ రెడ్డి, అశోక్, ఐఎన్టీయూసీ నాయకులు మాధవరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాలలకు మెడికల్ కిట్స్

- షార్ట్ టెండర్లకు ఐటీడీఏ పీవో ఆహ్వానం



**భద్రాచలం , జూలై 8 (ప్రజాజ్యోతి ):** గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు 114 పాఠశాలలకు ప్రాథమిక చికిత్స కిట్లను (మెడికల్ కిట్స్) పంపిణీ చేసేందుకు షార్ట్ టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు ఐటిడిఏ పీఓ బి. రాహుల్ తెలిపారు. టెండర్ దారులు రూ. 2000/– రుసుము చెల్లించి టెండర్ షెడ్యూల్‌ను ఐటిడిఏ భద్రాచలంలోని అదనపు జిల్లా వైద్యాధికారి కార్యాలయం నుండి పొంద వచ్చున్నారు. పూర్తి చేసిన షెడ్యూల్‌ను జూలై 10 నుండి 15వ తేదీ వరకు పని దినాల్లో ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల లోపు అందజేయాలని కోరారు. పూర్తి వివరాలకు సెల్: 8978881206 నెంబర్కు కార్యాలయం పని దినాలలో ఫోన్ చేసి సమాచారం తెలుసుకోవచ్చని కోరారు.

# దేవుడి భూములు రక్షించే ఈవోల పై దాడి చేస్తే ఊరుకోం...

- రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ
- ఈవో ర మాదేవిపై దాడిని తీవ్రంగా ఖండించిన మంత్రి సురేఖ

**భద్రాచలం ,జూలై 8,ప్రజాజ్యోతి :** రాష్ట్రంలో ఎక్కడైనా... రూల్స్ విరుద్ధంగా ఎండోమెంట్ భూములను కబ్జా చేస్తే పీడీ యాక్టు పెడుతాం.... ఈ విషయంలో గతంలోనూ తాము స్పష్టం చేశాం.. భద్రాచలం రామాలయ భూములు పురుషోత్తపట్నం (ఏపీ)లో కబ్జాకి గురవుతుండగా అడ్డుకున్న ఈవో రమాదేవిపై దాడి చేయడం సహేతుకం కాదని మంత్రి సురేఖ అన్నారు .ఈ విషయంలో ఏపీ ప్రభుత్వం.... ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక చొరవ తీసుకొని... సమస్యను పరిష్కారం చేయాలని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు .



### బ్యాక్ గ్రౌండ్ విషయం ఏంటీ?

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామికి పురుషోత్తపట్నంలో భూములున్న విషయం విదితమే. ఆ భూమిలో అనుమతి లేకుండా భవన నిర్మాణ పనులు చేపడుతుండటంతో భద్రాచలం టెంపుల్ సిబ్బంది దాన్ని అడ్డుకునే క్రమంలో ఆ గ్రామస్థులతో తరచూ ఘర్షణ జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో భద్రాద్రి రాముడికి సుమారు 1,300 ఎకరాల భూమి ఉండగా అందులో అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం పురుషోత్తపట్నంలోనే గరిష్ఠంగా 889.5 ఎకరాలు ఉంది.పురుషోత్తపట్నంలోని భూమి ఎక్కువ భాగం ఆక్రమణకు గురైంది. కోర్టు తీర్పు ప్రకారం ఈ భూమిపై దేవస్థానానికి హక్కులు లభించాయి. వీటిని పురుషోత్తపట్నం వాసులు పరిగణనలోకి తీసుకోవటం లేదు. పురుషోత్తపట్నంలోకి ప్రవేశించే మార్గంలో పిల్లర్లతో నిర్మాణ పనులు చేపడుతున్నారనే సమాచారం అందుకున్న ఆలయ సిబ్బంది అక్కడికి చేరుకున్నారు. అనుమతి లేకుండా ఇళ్ల నిర్మాణం చేయవద్దని, ఇది పూర్తిగా రాముడి భూమి అని వివరించారు. కోర్టు తీర్పులతో దేవుడి పేరిట పట్టాదారు పాసు పుస్తకాలు ఉన్నాయని వెల్లడించారు. అయితే, ఈవో అభ్యంతరాలు వినకుండా...స్థానికులు ఈవోపై దాడి చేశారు.దీంతో ఆమె స్పృహ కోల్పోయిన పరిస్థితి నెలకొంది.

## ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు, పాఠ్యపుస్తకాలు, యూనిఫాం సకాలంలో అందజేయాలి

- విద్య హక్కు చట్టాన్ని ప్రతిష్టంగా అమలు చేయాలి
- కార్పొరేట్, ప్రైవేటు విద్య సంస్థల ఫీజు దోపిడీని అరికట్టాలి.
- ఆళ్ళపల్లి ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి తాళ్లపల్లి వినయ్



**ఆళ్ళపల్లి జులై 8.ప్రజాజ్యోతి:** మండలంలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలకు మౌలికవసతులు కల్పించాలని,ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్య హక్కు చట్టాన్ని అమలు చేయాలి. ఫీజు దోపిడీని అరికట్టాలినీ, విద్యాసంస్థల్లో స్టేషనరీ అమ్మకాలపై చర్యలు తీసుకోవాలినీ డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎంఈఓ కి వినతిపత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆళ్లపల్లి ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి వినయ్ మాట్లాడుతూ విద్యా సంవత్సరం పున ప్రారంభమై నెల రోజులు గడుస్తున్న ప్రభుత్వ పాఠశాలలో సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న కనిపించడం బాధాకరం అని అన్నారు తక్షణమే పాఠ్యపుస్తకాలు యూనిఫాంలో విద్యార్థులకు అందజేయాలని డిమాండ్ చేశారు. మండలంలోని ఉన్న ప్రభుత్వ పాఠశాలలో కొన్నిచోట్ల అరకొర వసతులు మాత్రమే ఉన్నాయని సరిపడ గదులు లేక విద్యార్థుల అవస్థలు పడుతున్నారని . ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వ పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు పిలుపునిస్తామని డిమాండ్ చేసారు . ఈ కార్యక్రమంలో ఎం,ఆకాష్,ఈ ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఎమ్మెల్యే జారె ఆది నారాయణ పుట్టినరోజు వేడుకలు...



**అన్నపురెడ్డిపల్లి, జూలై 8, ప్రజా జ్యోతి:** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో పర్సా వెంకట్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు,కార్యకర్తలు నిర్వహించిన పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె ఆది నారాయణ. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

**ప్రమాదకర గుంతను వెంటనే పూడ్చండి అధికారులకు ఆదేశం ...**

అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలో ప్రధాన రహదారిపై ఏర్పడ్డ గుంతను గమనించి ప్రమాదాలు జరగకుండా ప్రమాద సూచికను ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా చరవాణి ద్వారా అధికారులకు ఫోన్ చేసి రేపటికల్లా రోడ్డుపై ఏర్పడ్డ గుంతను పూడ్చాలని ఆదేశించారు.

## ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా మండల అధ్యక్షుడు వనమా గాంధీ ఆధ్వర్యంలో నోట్ బుక్స్ పంపిణీ...



**అన్నపురెడ్డిపల్లి, జులై 8, ప్రజాజ్యోతి:** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో, మండల అధ్యక్షుడు వనమా గాంధీ ఆధ్వర్యంలో మంగళవారం రోజు ఎమ్మెల్యే జారే ఆది నారాయణ జన్మదిన వేడుకలు నిర్వహించబడినాయి. ఉదయం ప్రధాన సెంటర్ వద్ద కేక్ కటింగ్ చేసి స్వీట్స్ కార్యకర్తలకు పంచిపెట్టారు. బడుగు ,బలహీన వర్గాల ఆశాజ్యోతి అయిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పుట్టినరోజును పురస్కరించుకొని, ఎంపీపీ స్కూల్ అన్నదైవం మరియు ఎంపీపీ స్కూల్ అన్నపురెడ్డిపల్లిలో విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వనమా శ్రీనివాసరావు, ఎస్ఎస్ఎల్ అధ్యక్షుడు యాదాల వెంకటేశ్వర్లు, చల్లా పుల్లయ్య, వనమా వెంకటేష్, రేణుక ,సోషల్ మీడియా సమన్వయకర్త భూక్య చెన్నారావు, స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలు... అన్నదానాలు

- వాడవాడలా ఘనంగా ఎమ్మెల్యే జారే జన్మదిన వేడుకలు

**అశ్వారావుపేట, జూలై 08, ప్రజాజ్యోతి:** అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆది నారాయణ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. 5 మండలాల్లోని అనేక గ్రామాలలో ఆయన అభిమానుల కోరిక మేరకు ఎమ్మెల్యే జారే సైతం హాజరై వారు చేస్తున్న సేవా కార్యక్రమాల్లో పాల్గొని కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. అమ్మ సేవాసదనములో లైన్స్ క్లబ్ అధ్యక్షులు లక్కినేని నరేంద్రబాబు ఆధ్వర్యంలో అనాథల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. అక్కడున్న పేదలందరికీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, లైన్స్ క్లబ్ సభ్యులు, జారే అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని దేశవ్యాప్తంగా అధికారికంగా ప్రకటించాలి : భూక్యా సీతారాం నాయక్





**పాల్వంచ (టౌన్), జులై 8(ప్రజాజ్యోతి)** బంజారాల ఆరాధ్య దైవం, హిందూ ధర్మ గొప్పతనాన్ని బంజారా సామాజిక సముదాయానికి తెలియజేసిన మహానుభావుడు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని దేశవ్యాప్తంగా అధికారంగా నిర్వహించాలని కోరుతూ, భారతీయ జనతా పార్టీ మాజీ ఎంపీ అజ్మీరా సీతారాం నాయక్ గారి ఆధ్వర్యంలో, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి భూక్యా సీతారాం నాయక్ గారు కరీంనగర్ లోని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ గారిని బంజారా ముఖ్య నాయకులతో కలిసి ఈ రోజు క్యాంపు కార్యాలయంలో కలిశారు.ఈ సందర్భంగా, శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి కార్యక్రమాన్ని అధికారికంగా ప్రకటించాలనే అంశం ఇప్పటికే కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా గారి పరిశీలనలో ఉన్నదని వివరించారు. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వానికి తెలియజేసి, త్వరితగతిన నిర్ణయం తీసుకునేలా సహకరించాలని బండి సంజయ్ గారిని కోరారు.ఈ విజ్ఞప్తిపై స్పందించిన బండి సంజయ్ గారు, త్వరలోనే అమిత్ షా గారితో ఈ అంశంపై చర్చించి బంజారా సోదరులకు శుభవార్త అందించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

## ఈ ఓ పై దాడి ని ఖండిస్తున్నాం





**భద్రాచలం టౌన్, జులై 8(ప్రజాజ్యోతి) :**శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఈవో పై దాడిని ఖండిస్తు విధి నిర్వహణ లో వున్న ప్రభుత్వ ఉద్యోగుల మీద దాడి చేయడం అంటే ప్రభుత్వ పనులు సాఫీగా సాగడాన్ని అడ్డుకోవడమే. సమస్యలు ఉంటే న్యాయపరంగా పరిష్కరించుకోవాలి తప్ప అధికారులను అడ్డుకోవడం, దాడి చేయడం సరి కాదని ప్రభుత్వ ఉద్యోగుల అధికారులకు ప్రభుత్వం రక్షణ కల్పించాల్సిందిగా కోరుచున్నాం ప్రభుత్వ ఉపాధ్యాయులు రాజా శ్రీనివాస్ కోరారు, అదేవిధంగా పురుషోత్త పట్టణం గ్రామంలో రాములోరి భూమిలో కొందరు ఆక్రమణ చేస్తుంటే రామాలయ ఎగ్జిక్యూటివ్ అధికారి వారి సిబ్బందితో అడ్డుకొనగా అక్కడ ప్రజలు తిరుగుబాటు చేయగా ఈ.ఓ స్రృహ తప్పగా హాస్పిటల్ లో జాయిన్ చేశారని, ఏమైనా ప్రభుత్వ అధికారులు పై ఇలా చేయటం తీవ్ర అభ్యంతర విషయం, రెండు ప్రభుత్వాలు ఈ విషయాన్ని పరిశీలించి ఒక పరిష్కారం చూపాలి అని మాజీ టి. ఎన్. జి.ఓ జిల్లా అధ్యక్షులు చల్ల గుళ్ళ నాగేశ్వర రావు కోరారు.

## వైఎస్ఆర్ జయంతి వేడుకలు




**ఇల్లందు, జులై 8, ప్రజాజ్యోతి** :మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలను మంగళవారం పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, జగదాంబ సెంటర్ లోని వైయస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ డానియల్ మాట్లాడుతూ డాక్టర్ వైయస్ఆర్ పేదల పాలిట పెన్నిధి అని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పేదలందరికీ ఇందిరమ్మ గృహాలు నిర్మించిన గొప్ప మహానుభావుడు అని కొనియాడారు. పేద ప్రజల కోసం ఆరోగ్యశ్రీ అనే గొప్ప పథకాన్ని ప్రవేశపెట్టి ఎంతోమంది పేదలకు దేవుడయ్యారన్నారు.ఈ కార్యక్రమంలో హరిహర క్షేత్ర ఆలయ కమిటీ చైర్మన్ గందే సదానందం, సీనియర్ నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా, మాజీ కౌన్సిలర్లు సయ్యద్ అజామ్, అంకెపాక నవీన్, నాయకులు యండి. జాఫర్, సుదర్శన్ కోరి, ఇమామ్, ఎల్ కృష్ణ. జెట్టి కిషోర్, వచ్చా వెంకన్న, ఎనగంటి శ్రీను, గుండంపల్లి సతీష్, పందిళ్ళ వెంకన్న, సాతెల్ల యాదగిరి, మల్లేశ్వరి, చెంచమ్మ, సలీమ్, కుమ్మరి కోటయ్య, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎరువుల కోసం రైతుల అరిగోస

- రైతులను పట్టించుకోని ముఖ్యమంత్రి
- సేవలాల్ సేన జిల్లా అధ్యక్షుడు ధరావత్ ధరావత్ సురేష్ నాయక్



**టేకులపల్లి,జూలై 08, ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండలంలో యూరియా కోసం రైతులు అరిగోస పడుతున్నారని వారు ఆరోపిస్తున్నారు. రైతులను సీఎం రేవంత్ రెడ్డి ఏ మాత్రం పట్టించుకోవడం లేదని సేవలాల్ సేన జిల్లా అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ మండిపడ్డారు. రైతులకు సకాలంలో సరిపడా ఎరువులు ఇవ్వలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నదని ధ్వజమెత్తారు. రేవంత్ సర్కార్ లో రైతుభరోసా లేదు, రుణమాఫీ కాలేదు, చివరకు కనీసం ఒక్క బస్తా యూరియా ఇవ్వలేని దుస్థితి ప్రభుత్వం నెలకొన్న పరిస్థితి ఏర్పడిందని వారు ఆరోపించారు. కష్టాల్లో ఉన్న రైతులకు రూ.266.50కు దక్కాల్సిన యూరియా బస్తా ధర రూ.350కు పెరిగిందని ఆరోపించారు. ఎరువుల కొరతను ఆసరాగా చేసుకొని కొందరు దళారులు బ్లాక్ మార్కెట్లో ఎక్కువ ధరకు అమ్ముతున్నారని ఆరోపించారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు దృష్టిసారించి రైతులకు ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ డిమాండ్ చేశారు. అలాగే రైతులకు విత్తనాలు, ఎరువుల బస్తాలపై, పురుగుమందులపై,కలుపు మందులపై అధిక రేట్లు తీసుకోవడం , పుస్తకాల్లో రాసుకునేది ఒకటి, రైతుల వద్ద నుంచి ఐదు నుంచి పది రూపాయల వడ్డీలతో సహా లెక్క కట్టి తీసుకుంటున్నారని వారు ఆరోపించారు. ఫెర్టిలైజర్ షాపులకు ఎరువులు, పురుగుమందులు, ఇతర పై మందులు కంపెనీ నుంచి వచ్చే వాటికి ఎటువంటి వడ్డీ ఉండదని వారు ఆరోపించారు. కానీ ఫెర్టిలైజర్ షాప్ వారు ఎందుకు అధిక వడ్డీలు తీసుకుంటున్నారు అని అడిగిన రైతులను చాలాసార్లు ఇబ్బందులు పెట్టిన దుస్థితి ఉన్నది. వారికి సకాలంలో విత్తనాలు ఎరువులు అందరినివ్వకుండా ఇబ్బందులు పెట్టిన రోజుల్లో చాలా ఉన్నాయని వారు ఆరోపించారు.ఫెర్టిలైజర్ షాప్ నడిపించుకుంటూ కోట్లు గడిస్తూ గిరిజనులపై ఆధిపత్య ఉకుంలు జారీ చేస్తున్నారని వారు తెలిపారు. కొన్ని ఫెర్టిలైజర్ షాపులు వారు చెప్పింది న్యాయమని నడిపిస్తూ వున్నారు.

## తెగిస్తున్న భూకబ్జాదారులు

**పాల్వంచ(రూరల్), జూలై 08,ప్రజా జ్యోతి:**బూర్గంపాడు మండలం సారపాక గ్రామానికి చెందిన గోల్ల మారి రత్నారెడ్డికీ పాల్వంచ మండలం రెడ్డిగూడెం గ్రామ పరిధిలో ఉన్న భూమిలోకి మోరే రవి,బూర్గంపాడు మండలం వేపల గడ్డ గ్రామం,అశ్వాపురం మండలం, వెంకటాపురం గ్రామం,సంబంధించిన కొంతమంది వ్యక్తులు వారి భూమిలోకి అక్రమంగా ప్రవేశించి భూమి ని చదును చేస్తున్నారని,వారిని ఎందుకు భూమిని చదును చేస్తున్నారు.అని అడిగినందుకు బెదిరిస్తున్నారు.అని ఇచ్చిన ఫిర్యాదు పై 20 మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనైనట్టు, పాలవంచ రూలర్ ఎస్ఐ బి సురేష్ తెలిపారు.

## ఈవో రమాదేవి పై జరిగిన దాడి హేయమైన చర్య

- ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఖండన




**భద్రాచలం టౌన్, జులై 8(ప్రజాజ్యోతి ):**భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయం కార్యనిర్వహణాధికారి రమాదేవి పై పురుషోత్త పట్టణంలో దేవస్థానం భూమిలో కొంతమంది ఆక్రమణదారులు, అరాచకవాదులు కలిసి చేసిన భౌతిక దాడి హేయమైన చర్య అని,ఈ దాడిని భద్రాచలం డివిజన్ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ డివిజన్ కమిటీ ఖండిస్తూ ఎవరైతే ఈ దాడికి పాల్పడ్డారో వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు.గతంలో కూడా ఒకసారి ఈవో రమాదేవి పై, ఆలయ సిబ్బందిపై దాడికి పాల్పడ్డారని ఇలాంటి దాడిని ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ తీవ్రంగా ఖండిస్తోందని, వెంటనే ఈ చర్యలు పాల్పడిన అరాచకవాదులను శిక్షించాలని ఈ ఓ రమాదేవి ఆరోగ్యంపై తక్షణమే మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని కోరుకున్నారు.అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి కె ఎస్ఎల్వీ ప్రసాద్ కోశాధికారి డి కృష్ణమూర్తి ఉపాధ్యక్షులు పంపన సత్యనారాయణ మాదిరెడ్డి రామ్మోహనరావు ఎస్ రాజబాబు పి శివప్రసాద్ సుబ్బయ్య చౌదరి వి రాంబాబు ఎం కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంప్రదాయం ప్రకారం వైభవంగా శీతల పండగా



**పాల్వంచ(రూరల్), జూలై 08,ప్రజా జ్యోతి:**మండల పరిధిలోని కొత్త సూరారంలో బుధవారం బంజారాల ఆరాధ్య తొలి పండగగా భావించే శీతల పండుగ ఉత్సవం వైభవంగా నిర్వహించడం జరిగింది.ఈ శీతల పండగ కార్యక్రమంలో గ్రామంలో ఉన్నటువంటి పెద్దలు చిన్నలు మహిళలు అందరు కలిసి బోనాలు ఎత్తుకొని అమ్మవారికి అంగరంగ వైభవంగా ఊరేగింపు కార్యక్రమం చేయటం జరిగింది.తాత ముత్తాతల కాలం నాటి నుండి ఆచార పరంగా వస్తున్నటువంటి శీతుల పండగ గ్రామ దేవతగా భావిస్తారు.తల్లిని ఏమైనా అడిగినా ఊరిలో ఉన్నటువంటి గ్రామ ప్రజలను చల్లంగా ఉంచాలని శీతల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మాజీ ఎంపీటీసీ భూక్యా శంకర్ నాయక్,మాజీ సర్పంచ్ భూక్యా రవీందర్ నాయక్, గ్రామ పెద్దమనిషి భూక్య కిషన్ నాయక్, గుగులోతు హాతిరాం నాయక్ లాలు నాయక్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఈవో రమాదేవితో ఫోన్లో మాట్లాడిన మంత్రి కొండా సురేఖ

**భద్రాచలం ,జూలై 8,ప్రజాజ్యోతి :**భద్రాచలం సీతారామచంద్ర స్వామి దేవస్థానం కు చెందిన భూముల విషయంలో మంగళవారం పురుషోత్తపట్నం గ్రామంలో ఈవో రమాదేవి పై జరిగిన దాడికి సంబంధించి భద్రాచలం ఈవో రమాదేవితో ఫోన్లో మాట్లాడిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడారు .ఘటన పూర్వాపరాలు మంత్రి సురేఖకు ఈవో రమాదేవి వివరించారు .స్థానిక ఆసుపత్రి ఐసీయూలో చికిత్స పొందుతున్న భద్రాచలం ఈవో రమాదేవి తో డిపార్టుమెంటు నుంచి అన్ని విధాలుగా అండగా ఉంటామని...వైద్యుల సూచన మేరకు చికిత్స పొందాలని రమాదేవికి మంత్రి సురేఖ సూచించారు.